


# నేడు జిల్లాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన

16వ పేజీలో..

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 22, ఏప్రిల్ 2025 16 పేజీలు



# భూ భారతి ద్వారా.. ప్రతీ రైతుకూ న్యాయం

## రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

దేవరకొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:

భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం చందంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు.

జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్డ్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి

2లో..





# రేషన్ షాపుల్లో మగ్గుతున్న.. దొడ్డు బియ్యం

2వ పేజీలో..

- -వెనక్కి తీసుకోవాలని కోరుతున్న రేషన్‌డీలర్లు
- -స్థలం లేక ఇక్కట్లు
- -ప్రభుత్వం నుంచి కరువైన స్పష్టత
- -నిస్సహాయ స్థితిలో ఉన్నతాధికారులు

భువనగిరి, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలో రేషన్‌షాపుల్లో దొడ్డుబియ్యం మూలుగుతున్నాయి. స్థలం లేక రేషన్‌డీలర్లు సైతం తీవ్ర అవస్థలకు గురువుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసే సన్నబియ్యం పంపిణీని నిలువ చేసుకోవడానికి రేషన్‌షాపుల్లో స్థలం లేక పడరాని పాట్లు పడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 515 రేషన్‌షాపులు ఉండగా ప్రతి నెల 4307 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 515 రేషన్‌షాపుల ద్వారా బియ్యం పంపిణీ కొనసాగుతుంది. చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో 184, భువనగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలో 331 రేషన్‌షాపుల పరిధిలో రేషన్‌బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుంది.

ఏప్రిల్ 01 నుంచి రేషన్‌షాపుల ద్వారా ప్రతి యూనిట్ లబ్ధిదారుడికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. కాగా గతంలో దొడ్డు బియ్యం పంపిణీ సందర్భంగా బియ్యాన్ని తీసుకుని లబ్ధిదారులకు సంబంధించిన 958 మెట్రిక్ టన్నుల బియ్యం గోదాముల్లో, రేషన్‌షాపుల్లో మిగిలిపోయాయి. నెల రోజులుగా సదరు దొడ్డు బియ్యం రేషన్‌షాపుల్లోనే



2వ పేజీలో..

# పునఃప్రారంభం నాటికి.. పాఠ్య పుస్తకాలు

- జిల్లా కేంద్రానికి చేరుకున్న పుస్తకాలు
- విద్యా సంవత్సరం ప్రారంభం రోజున పంపిణీ
- పాఠ్యపుస్తకాలపై నంబర్ల ముద్రణ
- మీడియంల వారిగా పుస్తకాల సరఫరా

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

పాఠశాలలకు వేసవి సెలవులు ఈనెల 24 నుండి జూన్ 11 వరకు ప్రకటించారు. ఈ మేరకు ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్ ఏ2 పరీక్షలు పూర్తి చేశారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ ఇచ్చేందుకు ఉపాధ్యాయులు ఏర్పాట్లు చేస్తున్నారు. జవాబు పత్రాలను



# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

8లో...

## భూభారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతు న్యాయం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని, తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులున్నాయని ,వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి పేద వాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిన చట్టం భూ భారతి చట్టం అని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చుట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డి లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని తెలిపారు. పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి 100 సంవత్సరాలు పనికొచ్చేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, చందంపేట మండలంలోని పలు గ్రామాలలో అటవీ భూములకు పట్టాలిచ్చారని, అయితే గడచిన పదేళ్లలో రైతులు చాలా సమస్యలను ఎదుర్కొన్నారని, వీటన్నిటికీ ఎంజాయ్ మెంట్ సర్వే చేసి నిజమైన హక్కుదారులకు పట్టాలు ఇవ్వాలని, అలాగే డి ఫారెస్ట్ అసైన్డ్ భూముల సమస్యలు ఉన్నాయని, తిరుమలగిరి సాగర్ లాగే చందం పేట మండలాన్ని పైలెట్ మండలంగా తీసుకొని ఇక్కడి సమస్యలను పరిష్కరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దేవరకొండ నియోజకవర్గం లో ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్నందున అదనపు కోటా కింద ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రిని కోరారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయడంతో పాటు, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నియోజకవర్గంలోని భూములకు సాగునీటి తీసుకొస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1800 కోట్లతో ఏదుల నుండి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందని, దీని ద్వారా లక్ష 50 వేల ఎకరాలకు సాగునీరు వస్తుందని ,దీంతో పాటు, చిన్న చిన్న లిఫ్టులన్నిటిని పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి తీసుకువచ్చిందని, దీంతోపాటు, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వ అమలు చేస్తున్నదని ,వీటన్నిటిని వినియోగించుకోవాలని కోరారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ధరణిలో అనేక సమస్యలు ఉండేవని సాగు కాలాన్ని తీసివేశారని, అలాగే కొన్ని గ్రామాలు ధరణిలో బ్లాక్ చేయడం జరిగిందని, వీటన్నిటిని పరిష్కరించేందుకు భూ భారతి తీసుకు వచ్చిందని, డీ ఫారెస్ట్ భూములు పరిష్కరించే దిశగా ఆలోచించాలని, నల్గొండ జిల్లాలో సర్వేయర్లు తక్కువగా ఉన్నందున మండలానికి ఒక సర్వేయర్ ను నియమించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమిపై ఉన్న వారికె పట్టాలు ఇవ్వాలని, సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని ,భూభారతి పై విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ అందరికీ మేలు జరిగేలా భూ భారతిని తీసుకురావడం జరిగిందని తెలిపారు. 2020లో వచ్చిన ధరణి వల్ల చందంపేట మండలంలోని 6 గ్రామాలు బ్లాక్ లో ఉన్నాయని, భూ భారతి ద్వారా వాటిని పరిష్కరించే అవకాశం ఇప్పుడు ఉందన్నారు. మోఖ మీద ఉన్న వారి పేరును భూ భారతి ద్వారా ఎక్కించే బాధ్యత రెవెన్యూ శాఖదేనిని, భూభారతి ద్వారా తహసిల్దార్ ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకున్న 30వ రోజు పని పూర్తవుతుందని, ఒకవేళ కానట్లయితే 31వ రోజు ఆటోమేటిక్ గా అవుతుందన్నారు. ఈ అధికారాలు ఆర్డీవోకు ఉన్నాయని, ఉచిత న్యాయ సహాయం ఏర్పాటు చేసే అవకాశం, సంవత్సరానికి ఒకసారి భూమి రికార్డులను అప్డేట్ చేసే అవకాశం భూ భారతి లో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు.చందం పేట మండలంలో ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,దేవరకొండ అదనపు ఎస్ పి మోనిక, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

## పునః ప్రారంభం నాటికి పాఠ్యపుస్తకాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

మూల్యాంకనం చేసి విద్యార్థులకు అందజేసి వచ్చిన మార్కులను ప్రోగ్రెస్ కార్డుల్లో నమోదు చేస్తున్నారు. ఈనెల 23న విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి ప్రోగ్రెస్ కార్డులు అందజేసి విద్యార్థులను గృహాలకు పంపనున్నారు. తిరిగి జూన్ 12న వేసవి సెలవులు అనంతరము పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలను అందజేసేందుకు విద్యాశాఖ అధికారులు ఇప్పటినుంచే చర్యలు చేపట్టారు. జూన్ 12న అన్ని పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఆయా పాఠశాలలకు యూనిఫామ్ వచ్చింది. యూనిఫామ్ క్లాత్ జిల్లా కేంద్రానికి చేరిన తర్వాత ఆయా మండల కేంద్రాలకు సరఫరా చేయడంతో యూనిఫామ్ కుట్టించేందు కు దర్జీలకు అప్పగించారు. ఒక్కొక్క విద్యార్థికి రెండు జతలు యూనిఫాం అందజేయనున్నారు. యూనిఫామ్ కూడా పాఠశాలలు పున ప్రారంభించిన రోజున అందజేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 1050 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 4,65,600 పాఠ్యపుస్తకాలు అవసరం ఉన్నాయి. ప్రస్తుతము జిల్లా కేంద్రానికి 87, 370 పాఠ్యపుస్తకాలు వచ్చాయి. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, మోడల్ స్కూల్స్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు తోపాటు సంక్షేమ గురుకుల పాఠశాలలు జిల్లాలో ఉన్నాయి. ఇవన్నీ కలుపుకొని మొత్తంగా 1050 పాఠశాలలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆయా పాఠశాలల్లో సుమారు లక్ష మంది వరకు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరందరికీ యూనిఫామ్ తో పాటు పాఠ్య పుస్తకాలను పున ప్రారంభం నాటికి అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టారు. అంతే కాకుండా గత విద్యా సంవత్సరం నుంచి నోటు పుస్తకాలను కూడా ఉచితంగా అందజేస్తున్న సంగతి తెలిసిందే. సంక్షేమ గురుకులాల్లో మాత్రం ఆయా సొసైటీల నుండి ఉచితంగా నోటు పుస్తకాలను పాఠశాలలకు సరఫరా చేస్తుండడంతో ఉచితంగా విద్యార్థులకు అందజేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా గత విద్యా సంవత్సరం నుండి ఉచితంగా నోటు పుస్తకాలను అందజేస్తున్న సంగతి తెలిసిందే. యు డై స్ లో పేర్కొన్న వివరాల ప్రకారము జిల్లా వ్యాప్తంగా 4.65 లక్షల పాఠ్యపుస్తకాల అవసరమని జిల్లా విద్యా శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించిన మీదట విడుదల వారీగా పుస్తకాలను సరఫరా చేయనున్నారు. ప్రస్తుతము జిల్లాకు వచ్చిన పాఠ్యపుస్తకాలను జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఉన్న గోదాంలో భద్రపరిచారు. గత రెండు సంవత్సరాలుగా పాఠ్యపుస్తకాలపై నంబర్లు ముద్రిస్తున్నారు. పాఠ్యపుస్తకాలు పక్కదారి పట్టకుండా వరుస క్రమంలో నెంబర్లను వేస్తున్నారు. వీటి ఆధారంగా ఆయా మండలాలకు ఏఏ పాఠ్య పుస్తకాలు సరఫరా చేశారు అధికారులు రికార్డుల్లో నమోదు చేసుకుంటున్నారు. తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ మీడియం కు చెందిన పాఠ్యపుస్తకాలు పార్ట్1గా ప్రస్తుతము సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ జడ్పీ కేజీబీవీలో చదివే విద్యార్థులకు తెలుగు ఇంగ్లీషు మీడియం పుస్తకాలను ముద్రించారు. మోడల్ స్కూల్స్ సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు మాత్రం ఇంగ్లీష్ మీడియం లోనే పాఠ్యపుస్తకాలను ముద్రించి అందించేందుకు సిద్ధం చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి వచ్చిన పుస్తకాలను మీడియంల వారీగా వేరువేరుగా గోదాంలో భద్రపరుస్తున్నారు. పాఠ్యపుస్తకాల్లోని ప్రతి పాఠానికి బార్కోడ్ ముద్రించడంతో సెల్ఫోన్లో స్కాన్ చేస్తే పాఠాన్ని వీడియో రూపంలో చూసుకునే అవకాశం కల్పించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆయా జిల్లా కేంద్రాలకు పాఠ్య పుస్తకాలు మొదటి విడతగా కొంత మొత్తంలో చేరాయి. నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల లోని గోదాంలో పుస్తకాలను భద్రపరిచారు. విడతల వారీగా పుస్తకాలను ఆయా జిల్లాలకు సరఫరా చేసి పాఠశాలలు పున ప్రారంభం నాటికి విద్యార్థులందరికీ సరిపడా పాఠ్యపుస్తకాలు అందించే దిశగా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించారు. జవాబు పత్రాల మూల్యాంకనము పూర్తి చేశారు. ఈనెల 28న ఫలితాలను ప్రకటించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. విద్యాశాఖ అధికారులు ఆయా జిల్లాల్లో వివిధ పనులతో బిజీ అయ్యారు. పాఠ్య పుస్తకాల సరఫరా యూనిఫామ్ కుట్టించటం పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనము పూర్తి చేయించడం ఫలితాల ప్రకటనపై దృష్టి సారించడంతో విద్యాశాఖ అధికారులు బిజీగా ఉన్నారు. అంతేకాకుండా వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఒకటి నుంచి 31 వరకు జిల్లా కేంద్రంలో 12 చోట్ల క్రీడా శిబిరాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు క్రీడా శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. 14 సంవత్సరాలలోపు పిల్లలకు నాలుగు క్రీడా అంశాల్లో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించాలని ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శిబిరాల నిర్వహణపై అధికారులు దృష్టి సారించారు.

## రేషన్‌షాపుల్లో మగ్గుతున్న దొడ్డుబియ్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

మూలుగుతుండడంతో ప్రభుత్వం నుంచి స్పష్టత కరువు అవ్వడంతో జిల్లా ఉన్నతాధికారులు సైతం ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే దొడ్డు బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్న తరుణంలో రేషన్‌షాపుల్లో పేరుకుపోయిన బియ్యం ఎక్కడ దారి మల్లుతున్నాయోనని సివిల్‌సప్లై శాఖ అధికారులు సైతం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రేషన్‌షాపుల్లో, గోదాముల్లో పేరుకుపోయిన దొడ్డు బియ్యాన్ని సకాలంలో ఎగుమతి చేసేలా ప్రత్యామ్నాయ చర్యలు ఏ మేరకు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# ఏసీబీకి పట్టుబడ్డ మణుగూరు సీఐ

**- సహకరించిన మరో న్యూస్‌ఛానల్ రిపోర్టర్‌పై కూడా కేసు నమోదు**

**- రూ.లక్ష నగదు స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్21 :



ఏసీబీ అధికారులు నిర్వహించిన దాడిలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్‌తో పాటు ఓ ఛానల్ రిపోర్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గోపీ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా దొరికారు. ఈ మేరకు సోమవారం మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ విలేకరు లకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలో ని గుట్టమల్లారం రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబరు 49, 33లలో పలువురు వ్యక్తులు ప్రభు త్వ భూమిని ఆక్రమించి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా భూవ్యాపారం నిర్వహించినందున సదరు వ్యక్తులపై ల్యాండ్‌గ్రాబింగ్ కేసు నమోదు చేయవలసిందిగా ఇటీవల మణుగూరు తహశీ ల్దార్ ఎస్‌హెచ్‌వో మణుగూరుకు ఓ వ్రాతపూర్వక ఫిర్యాదును అందజేశారు. ఈ కేసుకు సంబంధించి వివాదాస్పద ప్రభుత్వ భూమిని అమ్మిన వ్యక్తుల పేర్లు బహిర్గతమవడంతో వారిపై కేసు నమోదు కాకుండా చూసేందుకు జరిగిన తంతులో భాగంగా ఈ అవినీతి నిరోధకచట్టం అధికారులు పక్కా సమాచారంతో మణుగూరు పోలీస్‌స్టే షన్‌పై దాడులు నిర్వహించారు. మణుగూరు తహశీల్దార్ ఇచ్చిన ఫిర్యాదును ఆసరగా చేసుకొని ప్రభుత్వ భూమిని అమ్మి సొమ్ముచేసుకున్న వ్యక్తులపై కేసులు నమోదుచేయకపోగా అందుకు పరిహారంగా లంచం ఇవ్వాలంటూ మణుగూరు సీఐ సతీష్‌కుమార్ డిమాండ్ చేసిన నేపథ్యంలో ఆర్థిక లావాదేవాల నిర్వహణ కోసం గోపీ అనే వ్యక్తిని సతీష్‌కుమార్ మధ్యవర్తిగా వాడుకున్నారని ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపారు. ఇందులో భాగంగా బేతంచర్ల వెంకటేశ్వర్లు, కూరాకుల శ్రీనివాసరావు అనే వ్యక్తులను రూ.4లక్షలు సీఐ డిమాండ్ చేసినట్లుగా తమకు స్పష్టమైన సమాచారం ఉంద ని తెలిపారు. రూ.3లక్షలు తాను చెల్లించవలసిన బాకీకి బదలాయింపు చేయాలని, రూ.1లక్ష నగదు ఇవ్వాలని సీఐ కోరిన మేరకు మధ్యవర్తి గోపీకి సోమవారం నగదు అందజేస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా దాడిచేసి గోపీని అదుపులోకి తీసుకున్నామని ఏసీబీ డీఎస్పీ తెలిపారు. గోపీ ఇచ్చిన వాగ్మూలం ఆధారంగా మణుగూరు సీఐ సతీష్‌కుమార్‌ను స్టేషన్‌లో విచారించిన మీదట ఇరువురిపై భారత న్యాయసంహిత చట్టంలోని 318(4), 329(3) సెక్షన్లతో పాటు తెలంగాణ స్టేట్ గేమింగ్‌యాక్ట్ సెక్షన్ 5 వీరిపై వినియోగించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టబడ్డ నగదును కలరింగ్ టెస్ట్ చేయగా 2వ నిందితునిగా ఉన్న గోపీ డబ్బు తీసుకున్నట్లుగా రుజువైందన్నారు. వీరిరువురినీ అరెస్ట్‌చేసి ఎస్‌పీఈ అండ్ ఏసీబీ వరంగల్ కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు.

# వినూత్న బడిబాట

నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్21

నిడమనూరు మండలం ఇండ్ల కోటయ్య గూడెం ఎంపీపీ ఎస్ ఉపాధ్యాయులు సోమవారం ఉపాధి హామీ పనుల వద్ద ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత వివరిస్తున్న ఉపాధ్యాయులు. ఇండ్ల కోటయ్య గూడెం గ్రామం చాలా చిన్నది పాఠశాల విద్యార్థులు కూడా తక్కువే అయినా ఉపాధ్యాయులు కష్టపడి పనిచేసి ఈ సంవత్సరం కూడా మూడు గురుకుల సీట్లు సాధించారు. అదే ఉత్సాహంతో ముందస్తు బాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అయితే తల్లిదండ్రులు అంతా ఉపాధి హామీ పనులకు వెళ్తా ఇంటి వద్ద అందుబాటులో ఉండట్లేదు అప్పుడే వారికి వినూత్న ఆలోచన కలిగింది అదే అదునుగా ఉపాధి పనులు జరిగే ప్రాంతానికి వెళ్లి ఊరు ప్రజలందరికీ ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను తెలిపి అందరూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూనె సుదర్శన్, ఉపాధ్యాయుడు శ్రీను, పంచాయతీ కార్యదర్శి మధు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గోనబోయినపల్లిలో పోషణ పక్షోత్సవాలు

డిండి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



మండలంలోని ఎర్రారం గ్రామంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గర్భిణిలు, తల్లులు ఇతరులు అంగన్వాడీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ కె.రమణ పాల్గొని పోషణ పక్షంలో భాగంగా పిల్లలు మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. పోషణ అనగా ఆకుకూరలు గురించి చిరుధాన్యాలు తినడం వల్ల పోషకాహార లోపం లేకుండా ఉంటారని సూపర్వైజర్ రమణ వివరించారు. తల్లులకు పిల్లల వద్ద పోన్లు ఇవ్వకూడదని వివరించారు. పాలు, గుడ్లు, పప్పులు, ఆకు కూరలు, పండ్లు ఎక్కువగా తినాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కె.రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

# పజ్జూర్ లో ఆంబోతుకు ఘనంగా అంతిమయాత్ర

తిప్పర్తి ఏప్రిల్ 21 ప్రభాత వార్త



తిప్పర్తి మండలంలోని పజ్జూరు గ్రామానికి చెందిన ఆంబోతు జంగా రెడ్డి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మల్లేపల్లి వారి గూడెం గ్రామంలో సోమవారం చనిపోవడంతో మల్లెపల్లి వారి గూడెం గ్రామస్తులు పజ్జూరు గ్రామస్తులకు తెలియజేయడంతో పజ్జూరు గ్రామస్తులు గ్రామ పెద్దలు మల్లెపల్లి వారి గూడెం చేరుకొని గ్రామస్తులు యువత ఆంబోతు కు పూలమాలలు వేసిభారీ ఎత్తున ఊరేగింపుతో రెండు గ్రామల గ్రామస్తులు ఆంబోతు స్వగ్రామం పజ్జూరు లొ దహన సంస్కారాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పజ్జూర్ మాజీ సర్పంచ్ ఎస్.కె మోహిజు. రాగి మురళి. జంజరాల సైదులు. మాతంగి శోభన్. జంజీరాల నరేష్. బొల్లం శ్రవణ్. మల్లె పెల్లి నరేష్. గణేష్. సతీష్. వనపర్తి సైదులు. మునిరాజ్. జూకూరి మహేష్. బ్రహ్మదేవార సంతోష్ ఇరు గ్రామాల ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# తెలంగాణ మోడల్ స్కూల్ కేతేపల్లిలో చేరుటకు ఈ నెల 27న ప్రవేశ పరీక్ష

ప్రభాతవార్త కేతేపల్లి // ఏప్రిల్ 21

కొర్లపాడ్ కేతేపల్లి ఏప్రిల్ 20 తెలంగాణ మోడల్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్ 2025 ఏప్రిల్ 27న నిర్వహించనున్నారు, 6 వ తరగతికి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అదేవిధంగా 7వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబడుతుందని, ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకొన్న విద్యార్థులు వెబ్సైట్ నుండి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోగలరని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి మమత ప్రకటనలో పేర్కొన్నారు, అభ్యర్థులు పరీక్ష సమయానికి 45 నిమిషాల ముందుగా పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని ప్రిన్సిపాల్ మమత సూచించారు. అభ్యర్థులు హాల్ టికెట్ ,పరీక్ష ప్యాడు,బాల్ పెన్నులు, వాటర్ బాటిల్ తమ వెంట తీసుకుని రావాలని వారు తెలిపినారు.

# విద్యుత్ పోల్ ల ఏర్పాటు

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 21:



హాలియా మున్సిపాలిటీలోని అనుముల లో ఉన్న 7వ వార్డులో ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి ఆదేశాల మేరకు సుమారు 50 పోల్ లను 9,14,000 బడ్జెట్ తో విద్యుదీకరణ పనులను వేగవంతం చేస్తున్నామని హాలియా ట్రాన్స్కో ఏడి తిరుపతయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఈ వార్డులో కొత్త పోల్స్ ఏర్పాటు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కొత్త పోల్స్ ఏర్పాటుతో వార్డు ప్రజలందరికీ సౌకర్యంగా ఉంటుందన్నారు. ఇదే విధంగా హాలియా మున్సిపాలిటీలో, అనుముల మండలంలో నూతన ట్రాన్స్ఫార్మర్లు కొత్త పోల్స్ లను ఏర్పాటు చేశామన్నారు.

# పీఎం శ్రీ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఈనెల ఆదివారం రోజున.

**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్21..** 20252026 విద్యా సంవత్సరానికి పీఎం శ్రీ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఈనెల (2742025) ఆదివారం రోజున నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ బి నిర్మల తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వెబ్సైట్ ద్వారా హాల్ టికెట్ పొందవచ్చని తెలిపారు. ఈనెల 27వ తేదీన ఆరో తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7,8,9,10 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం4 గంటల వరకు పరీక్ష నిర్వహించ బడుతుందని ఆమె తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే9010949936 నెంబర్ ను సంప్రదించగలరు.

# రోడ్డు ప్రమాదంలో కర్ణాటక వాసి మృతి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులో జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా తోఫ్ గల్లీ హుమ్నాబాద్ ప్రాంతానికి చెందిన జహీర్ పటేల్ అనే వ్యక్తి కర్ణాటక నుంచి విశాఖపట్నంకు కంటైనర్ లో





జిప్సం బోర్డుల లోడుతో బయలుదేరాడు. ఈక్రమంలో చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి శివారులో రోడ్డు పక్కకు కంటైనర్ వాహనాన్ని నిలిపాడు. అవతలి వైపు ఉన్న హోటల్ వద్దకు వెళ్లేందుకు రోడ్డును దాటుతుండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళుతున్న ఇన్నోవా కారు అజాగ్రత్తగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో జహీర్ పటేల్ (47) తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు అంజద్ పటేల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చిట్యాల ఎస్ఐ ఎన్. ధర్మ తెలిపారు.

# ఉడతలపల్లిలో ముందస్తు బడిబాట కార్యక్రమం

చండూరు రూరల్,21ఏప్రిల్,ప్రభాతవార్త:





ఉడతలపల్లి గ్రామంలో ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు మల్లించడానికి, పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచడానికి ఉడతలపల్లి గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమం సోమవారం నిర్వహించారు.కార్యక్రమంలో ఎంఈవో ఉట్కూరి సుధాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తులు,మధ్యాహ్న భోజనం,తదితర సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న వివిద వసతులను తల్లిదండ్రులకు తెలియజేసి, ప్రైవేటుకు ధీటుగా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు. విద్యార్థుల భావిభవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు పునాది అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సంగీత,ఉపాధ్యాయులు గురిజ రాజేష్,.మారగోని పద్మ,పంచాయతీ కార్యదర్శి శంకర్,ఇతర పాఠశాల సిబ్బంది,గ్రామ పెద్దలు,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విజయవాడ రహదారిపై దగ్ధమైన కారు

ప్రభాతవార్త కేతేపల్లి ఏప్రిల్ 21

కేతేపల్లి వద్ద హైదరాబాదు విజయవాడ హైవేపై రన్నింగ్ కారులో పంటలు చెల రేగాయి, అందులో ప్ర యాణం చేస్తున్న దంపతులు దూకేశారు, కారు పూర్తిగా దగ్దమైంది , చార్జ్ సర్టిఫికేట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది, ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా ఆర్పేశారు, పోలీసు వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తృటిలో తప్పిన ప్రమాదం

చిట్యాల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

చిట్యాల మున్సిపాలిటీ లోని జాతీయ రహదారిపై తృటిలో పెను ప్రమాదం తప్పింది. స్థానిక బస్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారిపై నిలిచి ఉన్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ను వెనక నుండి డీసీఎం వాహనం ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని జాతీయ రహదారిపై ట్రాఫిక్ ను క్రమబద్దీకరించారు.

## వడదెబ్బతో ఉపాధి హామీ కూలి మృతి

పెద్ద అడిశర్ల పల్లి, 21ఏప్రిల్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మేడారం గ్రామపంచాయతీ ఉపాధి హామీ కూలి కోమండ్ల లచ్చయ్య (60) వడదెబ్బతో సోమవారం నాడు మృతి చెందాడు, గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులు చేసేందుకు వెళ్లాడు, అక్కడ పనులు చేసే సమయంలో ఎండ తీవ్రత తట్టుకోలేక అస్వస్థకు గురై ఈరోజు చనిపోయినట్లు ఏపీవో శ్రీనివాస్ తెలిపారు.

## పోగొట్టుకున్న సొమ్మును తిరిగి అప్పగించిన పోలీసులు

.. నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్21





నిడమనూరు గ్రామానికి చెందిన అన్న బోయిన శివ కుమార్ తండ్రి రామలింగయ్య హైదరాబాదులో మెడికల్ రిప్రజెంటేటివ్ గా పనిచేస్తున్నాడు సోమవారం రోజున అనగా ఈ రోజున ఉదయం అందాజ 7.30 గంటల సమయంలో తన 25 తులాల వెండి ఇతర ఆభరణాలు కలిగిన బ్యాగును చెక్ పోస్ట్ ప్రాంతంలో ఆటోలో పోగొట్టుకొని సహాయం కోసం నిడమనూరు ఎస్ఐ ఉప్పు సురేష్ ను సంప్రదించగా వెంటనే ఎస్సై సురేష్ ఆదేశాల మేరకు పిసికిరణ్ కెమెరాల ద్వారా ఆటోను గుర్తించి ట్రేస్ చేసి ఆభరణాలు గల బ్యాగును శివకుమార్ కు అప్పగించారు. శివ కుమార్ యొక్క తల్లిదండ్రులు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# మేడే ఉత్సవాలు విజయవంతం చేయాలి

...ఉజ్జిని యాదగిరిరావు

**చింతపల్లి,21ఏప్రిల్,ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మే 1న నిర్వహించే మేడే ఉత్సవాలను విజయవంతం చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన మండల కౌన్సిల్ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే మే 1న ఘనంగా నిర్వహించేందుకు మండలంలోని అన్ని గ్రామశాఖలు సిద్ధం కావాలని అన్నారు.గ్రామాల్లోని పార్టీ పతాకాలను సిద్ధం చేయాలని,గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు.ఉత్సవాల సందర్భంగా మే నెలలో అన్ని గ్రామాల్లోని గ్రామశాఖ సమావేశాలు నిర్వహించి పతాక ఆవిష్కరణలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య,సహాయ కార్యదర్శి ఉజ్జిని అజన్‌రావు, శంషొద్దీన్, లక్ష్మయ్య, పరశురాములు, ఎల్లయ్య,రాములు,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములకు భరోసా భూభారతి

## కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్

*అనంతగిరి ఏప్రిల్ 21 (ప్రభాత వార్త):*

రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ అన్నారు.సోమవారం శాంతినగర్ గ్రామంలో భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం 2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పని చేస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు



రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలో 30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమేటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు.భూ భారతి అంశాలను రైతులు ఇతర రైతులతో పంచుకోవాలన్నారు.భూభారతి చట్టంలోని ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేస్తామని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, ధరణిలో ఇలాంటి అవకాశము లేదని, ఈ చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని,ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని,భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని,గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని,ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములను పరిశీలించుకోవచ్చు అని తెలిపారు.ఈ తహసీల్దార్ హిమబిందు,మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్,సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునుకు శ్రీనివాస్ రెడ్డి, చుందూరు వెంకటేశ్వర్లు , కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, గునుకుల గోపాల్ రెడ్డి,ఈదుల కృష్ణయ్య, గుర్రం వెంకటరెడ్డి,బానోతు బాబు నాయక్ ,దేగ కొండయ్య, బుర్ర నర్సిరెడ్డి గురుకుల స్వరూప వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.





## స్వయంభూ బాల ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణం

*అనంతగిరి ఏప్రిల్ 21 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని పాలవరం గ్రామంలో 1000 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ స్వయంభు బాల ఆంజనేయ స్వామి పురాతన ఆలయాన్ని ఎన్నారై బెల్లంకొండ రవి సొంత ఖర్చులతో పునర్నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు.ఎంతో మహిమ కలిగిన స్వయంభూ ఆంజనేయ దేవాలయం పునర్నిర్మాణం సుమారు 15 లక్షల పైబడి అంచనాతో ఆలయ నిర్మాణం జరుగుతుంది.స్వయంభు హనుమంతుడే ఎన్నారై బెల్లంకొండ రవి రూపంలో వచ్చి తన ఆలయ పునర్నిర్మాణం చేపడుతున్నట్లు పలు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నారై బెల్లంకొండ రవి ఫౌండేషన్ పేరుతో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి,ఎంతోమంది పేద కుటుంబాలకి వెలుగులు నింపారని,అనేక దేవాలయాల నిర్మాణాలకు,విగ్రహ ప్రతిష్ట లకు లక్షల రూపాయలు అందజేశారని గ్రామస్తులు కొనియాడారు. స్వయంభు బాల ఆంజనేయస్వామి ఆశీస్సులతో ఎన్నారై బెల్లంకొండ రవి ఉన్నత స్థాయిలో ఎదిగి అనేక సేవా కార్యక్రమాలు చేయాలని గ్రామస్తులు కాంక్షి ంచారు.

## శాంతి కుమార్ మృతి తీరని లోటు



*మునగాల ఏప్రిల్ 21 (ప్రభాతవార్త)*

సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి మండవ శాంతి కుమార్ అకాల మృతి తీరని లోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. కలకోవ గ్రామానికి చెందిన సిపిఎం కార్యదర్శి మండవ శాంతి కుమార్ 35 గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం ఖమ్మం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.మృతుడి భార్యా ఆరు నెలల క్రితం అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. తల్లిదండ్రులు మృతి చెందడం తో కుమార్తె ఒంటరి అయింది. కార్యకర్తలు అభిమానుల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంల పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జులకంటి విజయలక్ష్మి ,సైదా, బుర్రి శ్రీరాములు, మెదరమెట్ల. వెంకటేశ్వరరావు,దేవరం వెంకటరెడ్డి,మండవ వెంకటాద్రి,సురభి వెంకటనారాయణ,అనంతుల గుర్వయ్య, కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీ ల నాయకులు, గ్రామ ప్రజలు పార్టీ శ్రేణులు, అభిమానులు కుటుంబ సభ్యులు, బంధువు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బా కొట్లను తొలగింపులో ఆందోళనవద్దు

*కోదాడ, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త):*

పట్టణంలోని ప్రధాన రహదారిపై మున్సిపల్ కార్యాలయం ప్రక్కన గల శ్రీ కోదండ రామాలయం కళ్యాణమంటప ప్రాంగణంలో ప్రస్తుతం ఉన్న దుకాణదారులను దౌర్జన్యంగా తొలగించే విధానాన్నీ తాము సమర్థించమని కోదండ రామాలయ ధర్మకర్త నాగు బండి రంగా సోమవారం తెలిపారు. కొన్ని దశాబ్దాలుగా శ్రీరామ కళ్యాణ వేడుకలు ఆ ప్రాంగణంలో జరుగుతున్నాయనేందుకు ప్రాంగణమునందుగల రాతి మండపమే నిలువెత్తు సాక్ష్యం అన్నారు. ఆలయానికి చెందిన ప్రాంగణంలో పేద వారు చిన్నచిన్న దుకాణాలను నిర్వహించుకుంటూ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. ప్రతి సంవత్సరము రాముని కళ్యాణ వేడుకల సమయంలో దుకాణదారులందరూ స్వచ్ఛందంగా తన దుకాణాలను ఖాళీ చేసి కళ్యాణ అనంతరం తిరిగి ఏర్పాటు చేసుకోవడంతో పాటు కొంత ఆర్థిక భారాన్ని కూడా మోస్తున్నారనేది వాస్తవం. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు తరాల అవసరాల కోసం పట్టణంలో కోదండ రామాలయాన్ని పునర్ నిర్మించినట్లుగానే మంటప ప్రాంగణంలో సైతం ప్రభుత్వ అనుమతులతో శాశ్వత దుకాణాల సముదాయాన్ని నిర్మించి పై భాగాన్ని దేవాలయ కమిటీ వారు కల్యాణానికి వినియోగించుకునే విధంగా చేసేందుకు దేవాలయ కమిటీ ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో దుకాణదారులు తమను ఖాళీ చేయిస్తారని ఎవరు అపోహలకు గురికావద్దని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు.

## దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించాలి

*నడిగూడెం, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త):*

దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కొంతకాలంగా ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వము స్పందించడం లేదని ఆ సంఘం నాయకులు అంటున్నారు. బీసీలకు 42!! రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వము దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించే విషయంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. వికలాంగులు వివిధ రంగాలలో రాణిస్తున్నారని ఎక్కడ కూడా రాజీ పడకుండా సమస్యల సాధనకు కృషి చేస్తున్నారన్నారు. విద్యా రంగంలో రిజర్వేషన్లు కల్పించిన మాదిరిగానే రాజకీయాల్లో కూడా రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నారు. త్వరలో సమస్య సాధనకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## భూభారతిపై అవగాహన సదస్సులు

*నడిగూడెం, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త):*

జిల్లాలో భూభారతి చట్టం అమల్లో భాగంగా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. ఈనెల 15 నుంచి మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు కలెక్టర్లు నిర్వహిస్తున్నారు. అదనపు కలెక్టర్లు, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ సదస్సుల్లో పాల్గొంటున్నారు. ఇప్పటికే జిల్లాలోని గరిడేపల్లి, నేరేడుచర్ల, అనంతగిరి, కోదాడ తదితర మండలాలలో అవగాహన సదస్సులు పూర్తి చేశారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ సదస్సులు జరుగుతున్నాయి. రైతులకు భూభారత్ చట్టంపై పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తున్నారు. జూన్ నాటికి ఈ చట్టాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే ముందస్తుగా మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తూ రైతులను చైతన్య పరుస్తున్నారు. భూభారత చట్టం మార్గదర్శకాలను తెలియజేస్తున్నారు. అందుకు అనుగుణంగా రైతులు తమ భూములను భూభారతిలో నమోదు చేసుకోవాలని సూచిస్తున్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు.

## నేడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన

*కోదాడ ఏప్రిల్ 21, (ప్రభాతవార్త) :*

కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12: 30 గంటల వరకు వివిధ రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు పాల్గొననున్నట్లు క్యాంప్ కార్యాలయం నుండి సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. నారాయణపురం నుండి బాలాజీ నగర్ 20 కోట్ల వ్యయంతో నిర్మించే డబుల్ రోడ్డుకు శంకుస్థాపన, తొగర్రాయి నుండి శీతల తండా వరకు 8 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు శంకుస్థాపన, 12 కోట్ల రూపాయల వ్యయంతో కూచిపూడి తొగర్రాయి సబ్ స్టేషన్ శంకుస్థాపన, పట్టణంలోని 100 పడకల హాస్పిటల్ భవన నిర్మాణ పనుల పరిశీలన, అనంతరం రంగా థియేటర్ చౌరస్తానందు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణలో పాల్గొంటారని ప్రకటనలో తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బీసీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం

*కోదాడ, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త):*



శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం సోమవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పట్టణ మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు నివాసంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే స్వామివారికి అభిషేకాలు జరిపి తీరొక్క పూలతో విశేష అలంకరణ, సహస్రనామాలు, అర్చనలు, కైంకర్యాలు, చక్ర స్నానం, గోపూజ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు వేద పండితులు పెద్దింటి అరుణ్ కుమార్ ఆచార్యులు శిష్య బృందం చే భక్తుల మధ్య కనుల పండువగ నిర్వహించారు. భక్తులు స్వామివారి కళ్యాణాన్ని, శ్రీ లక్ష్మీ నరసింహ సహిత సుదర్శన హోమాన్ని కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎర్నేని వెంకటరత్నం బాబు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్నేని కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## గోపయ్యకు డాక్టరేట్

*నడిగూడెం, ఏప్రిల్ 21, (ప్రభాతవార్త):*




నడిగూడెంకు చెందిన వ్యవసాయ సామాజిక కార్య కర్త మొలు గూరి గోపయ్య (గోపి )కి సోమవారం హైదరాబాద్కు చెందిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సిటీ కల్చరల్ సెంటర్ కళాభారతి లో నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆ సంస్థ ఫౌండర్ డాక్టర్ ఆలూరి విల్సన్, సలహాదారు ఇందిర, సంస్థ ప్రతినిధులు, పలువురు రచయితలు, సినీ, బుల్లి తెర గాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపయ్య విలేకరులతో మాట్లాడుతూ తాను గత రెండున్నర సంవత్సరాలనుండి చేపట్టిన ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య కార్యక్రమానికి గుర్తింపు గా ఈ అవార్డు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి



*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులోని వైయస్సార్ గార్డెన్‌లో ఈ నెల 24న జరిగే రాష్ట్ర పాడి రైతుల సదస్సు ను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి లు పాడి రైతులు అదిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కూరెళ్ల, పల్లెర్ల గ్రామాల్లోని మదర్ డైరీ పాల కేంద్రాల వద్ద రైతులతో కలిసి సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ మదర్ డైరీకి సంబంధించి ఐదు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. తక్షణమే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒక బిల్లు పెండింగ్ లో ఉన్న దాన్ని విజయ డైరీ సంస్థ వెంటనే చెల్లించాలని అన్నారు. నష్టాల పేరుతో మదర్ డైరీ సంస్థ యొక్క ఆస్తులను విక్రయించొద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు గ్రాంట్స్ రూపేనా ఇచ్చి మదర్ డైరీని ఆదుకోవాలని కోరారు. సబ్సిడీపై దాణను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. పాడి గేదెలకు, పాడి రైతులకు బీమా సౌకర్యం కల్పించి ప్రభుత్వమే ఆ బీమా మొత్తాన్ని చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ఒంటిపెంటి గోపాల్ రెడ్డి, వేముల బిక్షం, ఎరుకల స్వామి, ఎరుకల యాదయ్య, కొమ్మయిగూడెం యాదయ్య, నాయని కృష్ణారెడ్డి, బండి స్వామి, నోముల సుదర్శన్, నరసయ్య, కూరేళ్ల స్వామి, తండ మల్లేష్, గరిశకోట యాదగిరి, కన్నెబోయిన స్వామి, ఎండి షకిల్, జినుకల యాదయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి వార్త

## అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

*బీబీనగర్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*



మండలంలోని కొండమడుగు గ్రామంలోని నాలుగు అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ పిల్లలకు సోమవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ కార్యక్రమాల గురించి వివరించారు. చిన్నారులచే ఆటలు పాటలు పాడించారు. ప్రోగ్రెస్ కార్డ్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా అంగన్వాడీలో పిల్లకు అన్ని రకాలుగా అనుకూలంగా ఉంటుందని తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శోభారాణి, రహీమున్నీసా బేగం, అమల, అనుష, ఆయాలు పద్మ, గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుకొస్తున్నాయి

## 25 ఏళ్ల తర్వాత ఒకచోటికి పూర్వ విద్యార్థులు

*బీబీనగర్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:*



19992000 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ గెట్ టుగెదర్ సెలబ్రేషన్స్ బీబీనగర్ మండలంలోని మండవ హోమ్స్ రిసార్ట్ లో నిర్వహించుకున్నారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకుని.. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19992000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు తాము ఆ పాఠశాలలో చదివి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఒక్క చోటుకు చేరుకోగానే ఒక్కసారిగా తమ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆత్మీయంగా పలకరించుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు 25 సంవత్సరాల వెనక్కి వెళ్లిపోయారు. పాత స్నేహితులు అందరూ ఒక్కసారిగా కలవడంతో తమ ఆనందాలకు అవధులు లేకుండా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి, తమ భవిష్యత్తును తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు తెలుగు పండిట్ సుదర్శన్, ఆంజనేయులు, భారతమ్మ, శిరీష, గురువులకు ఆత్మీయ సత్కారం చేశారు. విద్యార్థులు అందరూ కలిసి తమ గురువులకు జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు శ్రీలత, రజిత, మాధవి, అలివేలు, సరిత, నాగజ్యోతి, నస్రిన్, సుమలత, కాసుల రఘునందన్ గౌడ్, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సామల వేణు, కొలను శ్రీనివాస్ రెడ్డి, అల్వాల కాటమయ్య, ఆవుల కృష్ణ, దవాడి శ్రీశైలం, ఎండి మిస్బా, దశరథ, వెంకటేష్, రెడ్ల సమ్మయ్య, మహేందర్ రెడ్డి, సుభాష్, సాయి, సుధాకర్, నవీన్, ధర్మేష్, శివ, శంకర్, మధు మహేష్ తో కలిసి 120 మంది పూర్వ విద్యార్థులు ఉదయం నుండి సాయంకాలం వరకు ఉల్లాసంగా గడిపారు. తెలంగాణ రుచులతో అందరూ భోజనాలు ముగించుకొని ఇకనుంచి ప్రతి సంవత్సరం కలుసుకునేందుకు ప్రణాళికలు వేసుకున్నారు. సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపిన పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ బరువెక్కిన హృదయాలతో తమ గమ్యస్థానాలకు బయలుదేరారు.

## అమ్మ ఒడిలాంటి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి

*రామన్నపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*



అమ్మ ఒడిలాంటి ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లలను చేర్పించాలని మండల విద్యాధికారి గవ్వజ్యోతి, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే. శేఖర్లు కోరారు. మండలంలోని వెల్లంకి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊర్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలందరినీ చేర్పించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కూరెల్ల గ్రంథ పాలకులు తాటిపాముల స్వామి, శశిధర్ రెడ్డి, కర్రే రాజు, పాఠశాల ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి, ఉయ్యాల బిక్షమయ్య, దూదిగామ సువర్ణ, మందుగల వెంకటయ్య, మాధవి లతోపాటు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# వ్యతిరేక శక్తులతోనూజై తెలంగాణ అనిపించారు

## గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ,బూడిదబిక్షమయ్య గౌడ్ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు

*గుండాల ఏప్రిల్ 21 ప్రభాతవార్త*



ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్ర వ్యతిరేక శక్తులతో సైతంజై తెలంగాణ అనిపించిన ఘనత కేసీఆర్ కే దక్కిందని ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్యగౌడ్ లు అన్నారు .బీఆర్ఎస్ రజతోత్సమహాసభకు రాష్ట్రంలోనిప్రతి ఇంటి నుంచి ఒక్కరుచొప్పున తరలిరావాలని వారు పిలు పునిచ్చారు. సోమవారం వారు ఎల్కతుర్తి సభాజయప్రదం చేయడంలో భాగంగా గుండాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగావారు ఎల్కతుర్తి సచరిత్రాత్మకమైనదని, 14 ఏండ్లుద్యమం తర్వాత పదేండ్లలో రాష్ట్రానికికేసీఆర్ అద్భుత పాలనను అందించారని, తెలంగాణనుదేశానికే రోల్‌మోడల్ గా నిలబెట్టారన్నారు. కేసీఆర్ పిలుపునిస్తే బహిరంగ సభలకు ప్రజలు లక్షలాదిగా తరలివస్తారని, అందుకు ఆయనపై ఉన్న విశ్వాసమే కారణన్నారు. 16 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలనుమోసం చేస్తూనే ఉందన్నారు.మెడలు వంచడం, హామీలు అమలుయ్యేలా చూడడం ప్రతిపక్షంగా బీఆర్ఎస్ బాధ్యన్నారు. ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు తక్షణమే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న రైతు భరోసానిధులను, రుణమాఫీ నిధులను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి. ఖాలీల్ ,మాజీ జడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ మండల పరిషత్ వైస్ చైర్మన్ మహేశ్వరం మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోల్కొండ రాములు, మద్దుల బాల్ రెడ్డి,బబ్బూరి సుధాకర్, అట్లా రంజిత్ రెడ్డి, మొగిలి పాక రవి, బొమ్మిడి మల్లారెడ్డి, పొన్నగాని మహేష్, జటంగి రాజు, వంగూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు



## రైతులు పండించిన ప్రతి గింజ కొంటాం

*ప్రభాతవార్త ఏప్రిల్ 21 బొమ్మలరామారం*

: రైతుల పండించిన ప్రతి గింజ కొంటామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తుందని గిట్టుబాటు ధర తోపాటు రైతు రుణమాఫీ రైతు భరోసా రైతులు అందించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అర్థమడుగు రాజేష్ పైలెట్. పిఏసిఎస్ చైర్మన్ గుద బాల నరసింహ వైస్ చైర్మన్ కొండల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామిరెడ్డి రామిరెడ్డి మహిళా అధ్యక్షురాలు సునీత. మాజీ ఎంపీటీసీ శ్రీహరి నాయక్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నందరాజ్ గౌడ్ మరియు డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు...






# వరంగల్ సభ కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటుగా మారనుంది

...మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

....బిఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

**గట్టుప్పల్,21ఏప్రిల్,ప్రభాతవార్త:** వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభ కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటుగా మారనుందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం జరిగిన గట్టుప్పల్ మండల బిఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్క మండలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని, 50 పడకల ఆసుపత్రిని తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవికోసం తహతహలాడుతున్నాడని, ముందుగా నియోజవర్గం అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. మునుగోడు మండలంలో అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారాయని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికలముందు ఇచ్చిన హామీలు మరిచిందని, ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని, నేడు వరంగల్‌లో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవసభ కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటుగా మారనుందని అన్నారు .సన్నబియ్యం పథకంలో నూకలు ఉన్నాయని, రైతుబంధు ఎగ్గొట్టారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా, బెదిరింపులకు పాల్పడినా కార్యకర్తలకు, ప్రతి నాయకునికి తాము అండగా ఉంటామన్నారు. 27న వరంగల్‌లో జరిగే బహిరంగసభకు గట్టుప్పల్ మండలంనుండి పార్టీ



నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయ వంతం చేయాలని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటు పడిందని, రైతులు, ప్రజలు కష్టాలు పడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేసిందని, నాడు జరిగిన అభివృద్ధేతప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. పథకాల అమలులో కాంగ్రెస్ విఫలమయ్యిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం, రాష్ట్ర నాయకులు మద్ది ప్రవీణ్‌రెడ్డి, కుండె వెంకటేశం, బిఆర్ఎస్ మర్రిగూడెం మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్, మాజీ ఎంపిటిసి అవ్వారి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సత్తయ్య, మాజీ సర్పంచ్ నరసింహ, అంతంపేట బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడుఅయితరాజు హనుమంతు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**మర్రిగూడ,21ఏప్రిల్,ప్రభాతవార్త:** ఈ నెల 27న వరంగల్‌లో జరగబేయే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ పిలుపునిచ్చారు. ఈ రజతోత్సవ సభలో రైతులు, మహిళలు, యువత, పార్టీ శ్రేణులు పాల్గొని సభను విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పాలనను పూర్తిగా వ్యతిరేకిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పాలనలోనే ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, మళ్లీ బిఆర్ఎస్ కెసిఆర్ పాలనను తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని లింగం గౌడ్ అన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

...సూపర్వైజర్ యాదమ్మ

**చండూరు,21ఏప్రిల్,ప్రభాతవార్త:**



గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ యాదమ్మ అన్నారు. సోమవారం చండూరు మున్సిపాలిటీలో గల అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్యాధికారి డా. బెస్లీ, సంధ్య పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు లబ్దిదారులకు వివిద రకాల పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు. పౌష్టికాహారం అందించడంవల్ల పుట్టిన బిడ్డ భవిష్యత్తుకు అది పునాది అవుతుందని తెలిపారు. అదేవిదంగా వెయ్యిరోజుల ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణీగా నమోదు అయినప్పటినుండి ప్రసవించిన తరువాత బిడ్డకు 2సంవత్సరాల వయసు వచ్చేంతవరకు తల్లి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడీ టీచర్లు సనీత, కేదారి, జగదీశ్వరి, విజయనిర్మల, మణెమ్మ, అంగన్వాడీ ఆయాలు సరస్వతి, కృష్ణవేణి, ఏఎన్ఎంలు, విబికెలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బహిరంగ సభకు తరలిరావాలి

...బిఆర్ఎస్ యువజన నాయకుడు వల్లంల సంతోష్



**మర్రిగూడ,21ఏప్రిల్,ప్రభాతవార్త:** వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించే బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మర్రిగూడ యువజన నాయకుడు వల్లంల సంతోష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సోమవారం మండల విలేకరులతో మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించేందుకు పార్టీ ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రసంగాన్ని వినేందుకు దేశంలోని రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, ప్రజలు ఎంతగానో ఆసక్తి కనబరుస్తున్నారని వెల్లడించారు. పార్టీలకు అతీతంగా ప్రజలు అభిమానులు బహిరంగ సభకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## టిఆర్ఎస్ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

....సభను విజయవంతం చేయాలి

...మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ యాదయ్య

**మర్రిగూడ,21ఏప్రిల్,ప్రభాతవార్త:** ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన రజతోత్సవ బహిరంగ సభ మహాసభను విజయవంతం చేయాలని పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కొలుకులపల్లి యాదయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామశాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి ఆధ్వర్యంలో బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంనుండి నాయకులు, కార్యకర్తలు వందలాదిగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల యాదయ్యయ,




జిల్లా నాయకుడు చెరుకు శ్రీరామ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి వట్టికోటి శేఖర్, నాయకులు బూరుగు నాగరాజు, మాద సత్తయ్య, శిలువేరు రఘు, కొండ్రెడ్డి ప్రకాష్, గౌస్మియా, గ్యార హరికృష్ణ, పోల సైదులు, నల్ల మధు, బోయపల్లి శ్రీకాంత్, కొండాపురం నరేష్, వంగూరి గిరిబాబు, బాడిగ రవి, కొండాపురం యాదయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 27న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



**చింతపల్లి,21ఏప్రిల్,ప్రభాతవార్త:** చింతపల్లి మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఈ నెల 27న నిర్వహించనున్నట్లు చింతపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆముల్ జమాల్ అస్రా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశాలకు ఉదయం 10గంటలనుండి మద్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగు తుందని, 7,10వ తరగతుల ప్రవేశాలకు మద్యాహ్నం 2 గంటలనుండి సాయంత్రం 4 గంటలవరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలల్లో ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సోమవారం నుంచి వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆముల్ జమాల్ అస్రా తెలిపారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

...ఎంఈవో నీరుడు అంజయ్య

**చింతపల్లి,21ఏప్రిల్,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలోనే ఉత్తమ విద్య అన్ని రంగాల్లో రాణించేందుకు విద్యార్థులకు ఉపయోగ దుతుందని మండల విద్యాధికారి నీరుడు అంజయ్య అన్నారు. సోమవారం గడియగౌరారం గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాద్యాయులు ఆవాస గ్రామాలైన హరిజనాపురం, తుంగపాడు గ్రామంలో ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఘడియ గౌరారం పాఠశాల ప్రధానోపాద్యాయులు, మండల విద్యాధికారి నీరుడు అంజయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే ప్రైవేటుకు ధీటుగా మెరుగైన విద్య అందుతుందని అన్నారు. ఘడియగౌరారం పాఠశాలలో గత విద్యాసంవత్సరం పదవతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో 9.7 గ్రేడ్‌తో చెట్టిమల్ల అంకిత విద్యార్థిని బాసర ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిందని తెలిపారు. అదేవిదంగా గత 2 సంవత్సరాలనుండి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు చందన, మహమూద్, లక్ష్మి, సాయివర్ధన్‌లు ఎంపికయ్యారన్నారు. ఈ ముందస్తు బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు బి.వెంకటేశం, కె.కృష్ణారెడ్డి, ఎన్.వెంకటేశ్వర్లు, బి.కృష్ణయ్య, వాణికుమారి, భాగ్యలక్ష్మి, హేమ, శ్రీలత, సుమలత, సువర్ణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు పద్మమ్మ, కె.శేషు, శ్రీనివాసులు, జ్యోతి, హైమా, తదితరులు పాల్గొన్నారు.




## పుట్టినరోజు వేడుక...వృద్ధాశ్రమంలో అన్నదానం..

**చింతపల్లి,21ఏప్రిల్,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన ఉజ్జిని హనిష్‌రావు జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం తన స్నేహితుడు, ప్రముఖ వ్యాపారవేత్త వరికుప్పల వెంకట్రాములు తన సొంత ఖర్చుతో మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి, పుట్టిరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు వేడుకలను ఆడంబరాలకు పోకుండా వృద్ధులకు, వికలాంగులకు సహకారం అందించాలన్నారు. అన్నదాన కార్యక్రమం చేసి వారికి ఒక్కరోజైనా సంపూర్ణ ఆహారాన్ని అందించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. ప్రతిఒక్కరూ ఇలాగే ఆశ్రమాలలో పుట్టిన రోజు వేడుకలను నిర్వహించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వృద్ధులు హనీష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాపయ్య, రాజా శేఖర్, శివ, రమేష్, మున్నా, రాహుల్, జానీ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 27వరంగల్ లో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

ఈరోజు నకిరేకల్ లోని పార్టీ కార్యాలయంలో
బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రసన్న రాజ్

**ప్రభాతవార్త నకిరేకల్ ఏప్రిల్ 21** తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా కేసీఆర్ నాయకత్వాన ఏర్పడిన పార్టీ 25సం,, రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ రజతోత్సవ సభను,కార్యకర్తలు, ప్రజలందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చినారు, గాంధీగారి అహింస సిందాంతం తోటి ఒక్కరక్తపు బొట్టు చిందించకుండా డాక్టర్ బి ఆర్ అంభేడ్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన ఆర్టీ కల్ 3ద్వార తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కెసిఆర్, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా అనేక మోస పూరితమైన 420 వాగ్దానాలు చేసి, గెలిసినతర్వాత ప్రజలను నిండా ముంచిన ఘనత కాంగ్రెస్ పార్టీకి రేవంతరెడ్డి కి దక్కిందన్నారు, నేడు తెలంగాణ ప్రజలు కెసిఆర్ బి ఆర్ ఎస్ పార్టీ పాలనే బాగుండేదని, మళ్ళీ సారే కావాలె అని ప్రజలు కోరుకుంటున్నారు,నేడు కాంగ్రెస్ రేవంత రెడ్డి పాలన దోపిడీ, అరాచకాలతో, ప్రశ్నించే వారిపై పోలీస్ కేసులు, నిర్భంధాలతో ప్రజాసామ్యాన్ని కూని చేస్తుండ్రు,ప్రజపానకాదు ఇది ఫాసిస్ట్ పాలన, ప్రజలందరు కూడా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలను ఎండగడుతుండ్రు. నేడు కెసిఆర్, నాయకత్వాన్ని, పాలనను కోరుకుంటుండ్రు, జిల్లా అభివృద్ధి ప్రదాత గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి నాయకత్వాన వరంగల్ లో



27 న జరుగు సభను నకిరేకల్ నియోజక వర్గ పార్టీ కార్యకర్తలు, ప్రజలు,విజయవంతం చేయాలనీ కోరినారు,అనంతరం పోస్టర్ ఆవిష్కరించటం జరిగింది, చల్ల కృష్ణారెడ్డి, పూటుకూరి ఏడుకొండలు,నూకసైదులు మాజీ ((౹౹)) ఛైర్మెన్,ఎల్లపురెడ్డి సైదిరెడ్డి,పొల్లేముల ముత్తయ్య, చెరుకు వెంకటాద్రి, యాతాకుల సోమయ్య, గుండాల మల్లేష్, మేకల రమేష్, ముప్పిడి యాదయ్య, చిట్యాల రాజిరెడ్డి,కొత్త నర్సింహా, పంజాల రామ లింగం గౌడ్, శ్రీకాకోలా మిదున్, చెవుగోని శంకర్, బొడ్డు వెంకన్న, చిట్టీమల్లె నర్సింహ, తండు సోములు, మహేశ్వరం వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.




## వికలాంగులకు ఉపాది హామీ పథకం లో ప్రత్యేక పనులు చూపించాలి

ప్రభాతవార్త నకిరేకల్ // ఏప్రిల్ 21



బీజేపీ ఆధ్వర్యంలో వికలాంగుల చైతన్య కార్యక్రమంలో భాగంగా 15 వ రోజు భాగంగా నకిరేకల్ మండలంలోని నరసింహపురం, మంగళపెల్లి, తాటికల్,గ్రామాలలో గోలి ప్రభాకర్ పర్యటించి వికలాంగులను స్వయంగా కలుసుకున్నారు,ఈసందర్భంగా వారి చేత ముఖ్యమంత్రి గారికి వికలాంగులకు చేయూత పెంచన్ 6000/రూ పెంచాలని ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాలని అందరికి అంత్యోదయ రేషన్ కార్డు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తులు స్వీకరించారు,ఈ సందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నకల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము అదే విదంగా వికలాంగుల గ్రూపులకు గతంలో ఉన్న విదంగా ప్రత్యేకంగా గ్రూపు ఏర్పాటు చేసి వారికీ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విదంగా ప్రత్యేక పనులు కల్పిస్తూ పని చేసిన ప్రతి వికలాంగునికి అదనంగా 50/ శాతం ఎక్కువ కూలి ఇచ్చే విదంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలి అని గోలి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు, వికలాంగులకు ఉన్న ప్రత్యేక చట్టాలను వెంటనే అమలు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో భాగంగా కారింగు శ్రీనివాస్, మేడ యాదగిరి, బొమ్మకంటి కొమరయ్య తండు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలి

మే డే ను జయప్రదం చేయండి....
సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ ్మనారాయణ....



**ప్రభాతవార్త కేతేపల్లి ఏప్రిల్ 21** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాడవాడల ఘనంగా నిర్వహించాలని అదే స్పూర్తితో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై మే 20న 11 కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ ్మనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, సోమవారం,సిఐటియు కేతపల్లి మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంఏడాకుల కోటయ్య, అధ్యక్షతన స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది,ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మే1న ప్రపంచవ్యాప్తంగా జరిగే కార్మికుల దినోత్సవాన్ని మండలంలో అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు,ఆ మేడే అమరవీరుల స్ఫూర్తితో వారు సాధించిన హక్కులపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడికి వ్యతిరేకంగా మే 20న 11 కేంద్ర కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఫెడరేషన్లు దేశవ్యాప్తంగా చేస్తున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. 77 ఏండ్ల స్వతంత్ర భారతంలో కార్మికుల రెక్కల కష్టంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేస్తుందని అన్నారు,ఈ ప్రైవేటీకరణతో సామాజిక న్యాయం దెబ్బతింటుందని రిజర్వేషన్లు రద్దు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికే ధరలు అవకాశాన్ని అంటుతుంటే మళ్లీ పెట్రోల్,గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు, 11ఏళ్ల బిజెపి పాలనలో దేశం అన్ని రంగాల్లో అధోగతి పాలైందని అన్ని తరగతుల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, ప్రజల మధ్యన కుల మతాల పేరుతో విభజన సృష్టించి రాజకీయం పబ్బం గడుపుతుందని అన్నారు,మోడీ విధానాలపై కార్మిక వర్గం ప్రతిఘటనే మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మె అని అన్నారు.145 కోట్ల ప్రజల ప్రయోజనాల కోసం జరిగే ఈ దేశభక్తియుత సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు, ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్, వివిధ రంగాల నాయకులు తాళ్ల సైదులు, ఎడ్ల తానుష, కోనేటి ముత్తమ్మ, బొజ్జ ఎల్లమ్మ, మాదాని సునీత, వంటపాక పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అదనపటెను కటింగ్ సమస్యను పరిష్కరించాలి



**చిట్యాల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** ధాన్యం కొనుగోలు సమయంలో కొంత మంది రైస్ మిల్లర్లు అదనం కట్టింగ్ చేస్తున్నారని వాటి నివారించి సమస్యను పరిష్కరించాలని కోరుతూ పెద్దకాపర్తి గ్రామానికి చెందిన రైతులు తాసిల్దార్ కృష్ణా నాయక్ దిష్టి తీసుకు వచ్చారు. రైస్ మిల్లర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించిన తాసిల్దార్ కు ధన్యవాదాలు తెలిపారు.

## పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం

ఐసీడీఎస్ సీడీపీవో లావణ్య కుమారి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవడంతోనే మెరుగైన ఆరోగ్యం సాధ్యమవుతుందని ఐసీడీఎస్ సీడీపీవో లావణ్య కుమారి అన్నారు. పోషణ పక్షోత్సవాలలో భాగంగా చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఆరేళ్ల చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి చిన్నారులు రెండు సంవత్సరాల వయసు వచ్చే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కిశోరబాలికలు, గర్భిణులు, బాలికలు పోషకాహారం తీసుకుంటూ రక్తహీనతను అధిగమించాలని తెలిపారు. సీజన్లో దొరికే పండ్లను, మొలకెత్తిన విత్తనాలు, రాగులు, కూరగాయలు, నువ్వులు, పల్లీలు, బెల్లం తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేసే పోషకాహారాన్ని చిన్నారులు, గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏసీడీపీవో వెంకటమ్మ, సూపర్వైజర్ సునీత, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు గరిషె అంజయ్య, అంగన్వాడీ టీచర్లు ఎన్. హంసమ్మ, డి. ధనలక్ష్మి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** చిట్యాల మండలం నేరడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల తల్లులకు లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ స్నేహ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణను ఇప్పించగా పలువురు మహిళలు శిక్షణ పొందారు. సోమవారం శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు ఆక్లబ్ ప్రెసిడెంట్ యాస సరళ వెంకట్ రెడ్డి, క్లబ్ సభ్యులతో కలిసి 15 మంది లబ్ధిదారులకు ఉచిత కుట్టు మిషన్లు అందజేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఉచితంగా శిక్షణ ఇప్పించి, కుట్టు మిషన్లు అందజేస్తున్నామని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు కుట్టిన దుస్తులు చాలా బాగున్నాయని చెప్పారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదిగి సమాజానికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమం విజయవంతమయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎంజేఎఫ్ లయన్, జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల, పీఎంజేవై లయన్ సతీష్ కుమార్ కోడె, ఎంజేఎఫ్ లయన్ రామకృష్ణ చిలుకూరి, ఎంజేఎఫ్ లయన్ అశోక్ రెడ్డి గట్టుపల్లి, జోన్ చైర్పర్సన్ లయన్ పద్మ మామిడి, శారద, చంద్రావతి, విజయలక్ష్మి రేపాల, జెల్ల ఇందిర, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వల్లెం నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన వేముల వీరేశం

**ప్రభాతవార్త నకిరేకల్ ఏప్రిల్ 21**



నకిరేకల్ పట్టణానికి చెందిన బొడ్డు సైదులు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు, అనంతరం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకి చెందిన లీదీ. మాహ్మమాద్ బి, నకిరేకల్ పట్టణానికి చెందిన చెవుగోని యాదయ్య ప్రమాదవశాత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు వారికి ఆర్థిక సాయం అందజేశారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, వార్డ్ కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలు తీర్చేందుకే భూ భారతి చట్టం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ. ప్రభాతవార్త. ఏప్రిల్ 21** భూ భారతిపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమ వారం ఆమె నల్గొండ జిల్లా, గుండ్ల పల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల చట్టం 2025) పై అవగాహన కల్పించారు. ధరణిలో భూములకు సంబంధించి సవరణలు చేసేందుకు అవకాశం లేదని,భూ భారతి లో రికార్డులను అప్ డేట్ చేసే అవకాశం ఉందన్నారు. సక్సేషన్ ,మ్యుటేషన్ కు దరఖాస్తు చేసుకున్న 30 రోజులలో అవుతుందని,30 రోజులలో కాకుంటే 31 వ రోజు ఆటోమేటిక్ గా అవుతుందన్నారు.భూ భారతి లో క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మీదటే భూములు రిజిస్ట్రేషన్ చేసే అవకాశం ఉందని తెలిపారు. ధరణిలో అనుభవదారులకు ప్రాధాన్యత లేదని,భూ భారతిలో అనుభవ దారుకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.భూ భారతిలో భూములకు సంబంధించిన వివరాలన్నీ ఆన్లైన్లో నమోదు చేయబడతాయని, ఈ వివరాలన్నీ అన్ని శాఖలకు పంపించడం జరుగుతుందని ,ఎవరైనా ఈ వివరాలను చూసుకోవచ్చని అన్నారు.ఆధార్ కార్డ్ లాగే భూములకు భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, రుణాలు కావాలంటే రైతు ఎలాంటి కాగితాలు సమర్పించాల్సిన అవసరం లేదని, ఆన్లైన్లో ఉన్న భూముల వివరాల ఆధారంగా రైతుకు రుణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో లేని అప్పీల్ అవకాశం భూ భారతి లో ఉందని ఆమె వెల్లడించారు. అప్పీల్స్ అవకాశం భూ భారతి లో ఉందని, ధరణి ఉన్న సమయంలో రిజిస్ట్రేషన్లు సవరణలు చేసే అధికారం లేదని ,ఇప్పుడు జిల్లా స్థాయిలోనే సవరణలు చేసే అధికారం ఉందని ఆమె తెలిపారు. ఒక వేళ రైతు న్యాయ సహాయం అవసరమైతే ఉచితంగా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు.సాదా బైనామీల వివాదాల పరిష్కారం భూ భారతి లో ఉందని అన్నారు. దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, తహసిల్దార్ భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి.

30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడిన సమస్యలు పరిష్కరించిన ఎస్పి..

పోలీసు గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ ప్రభాతవార్త ఏప్రిల్ 21** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారు లతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

## రెవెన్యూ అధికారులపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీరియస్

ఆర్డీఓ గా వచ్చి ఆరు నెలలైనా భూభారతి చట్టంపై అవగాహన లేదంటూ మండిపాటు



**దేవరకొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** ఆర్డీఓ గా వచ్చి ఆరు నెలలైనా భూభారతి చట్టంపై అవగాహన లేదంటూ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్డీఓ రమణారెడ్డి పై సీరియస్ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో భాగంగా సోమవారం చందంపేట లో భూభారతి అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురావడంతో వీటికి ఆర్డిఓ సరైన సమాధానం చెప్పలేకపోయారు. దీంతో ఆగ్రహించిన మంత్రి అందరి ముందే ఆర్డిఓ ను నిలదీశారు. మీకు అసలు సబ్జెక్టే లేదంటూ మండిపడ్డారు. జనంలో తిరిగి సమస్యలు తెలుసుకోవాలంటూ సూచించారు. భూ సమస్యలపై అవగాహన లేని అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏళ్లుగా తమ భూముల సమస్యలు తీరడం లేదని రైతులు మంత్రి ముందు మొరపెట్టుకున్నారు. అధికారుల చుట్టూ తిరగడం తప్ప తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## పోషణ పక్షం ఆరోగ్య లక్ష్యం

ఏప్రిల్ 21 ప్రభాతవార్త: తిప్పర్తి



ఆరోగ్య వంతంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తిప్పర్తి మండల కేంద్రంలో నూకల వారి గూడెం లో అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాన్ని అంగ న్వాడి సూపర్వైజర్ జయమ్మ గర్భిణీలకు బాలింత లకు తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవడం ద్వారా సమాజ శ్రేయస్సు దోహద పడాలని ఉద్దేశంతో ఆరోగ్య తెలంగాణ లక్ష్యం తో ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో ఈనెల నుంచి పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపింది. పోషకాహారంపై తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు వారే ఇండ్లలో స్వయంగా బలవర్ధక మైన ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవాలో నేర్పిస్తామని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో కూరగాయలు పండ్లు దినోత్సవం సామూహిక శ్రీమంతాలు అక్షరాభ్యాసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు వీటితోపాటు స్థానిక మహిళలకు ప్లాస్టిక్ నిషేధం వ్యర్థాలు సేకరణ నీటి సంరక్షణ పర్యావరణ పరిరక్షణ గురించి వివరిస్తున్నట్లు తెలిపారు క్రీడా పోటీలు నిర్వహించి యోగ సాధన చేయిస్తున్నట్లు తెలిపారు పిల్లలలో ఉభయ కాయం రాకుండా పాటించవలసిన జీవన శైలి గురించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ కార్య క్రమంలో అంగన్వాడీ టీచర్స్ జానమ్మ. మమత. నాగమణి . చిన్నారు ల తల్లులు శిరీష. మాధవి. పూజ. లలిత. శిరీష. కొండమ్మ. మమత. సామ్రాజ్యం. శుభరాత్రి బతుకమ్మ. అనూష. కాల్ అమ్మ. మానస తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ వార్త

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానం వల్ల స్వచ్ఛందంగా బి. ఆర్.ఎస్ .పార్టీలో చేరికలు

మాజీ ఎమ్మెల్యే .కంచర్ల భూపాల్ రెడ్డి



**నల్గొండ. ప్రభాతవార్త. ఏప్రిల్ 21** సోమవారం రోజు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి . సమక్షంలో.... కనగల్ మండలం దోరేపల్లి గ్రామానికి చెందిన.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు చిన్నపాక.. వినోద్.. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులతో కలిసి.. బిఆర్ఎస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు.. పార్టీలో అందరితో కలిసి పనిచేసే పార్టీ అభివృద్ధికి తోడ్పడాల్సిందిగా కోరారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల.. నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారని.. తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ నాయకత్వం శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య, అయిత గోని శ్రీను, చిన్నపాక మహేష్, చిన్నపాక అశోక్, చెనగొని నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం రవాణా లో జాప్యం వద్దు

పౌర సరఫరా శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్



**పెద్ద అడిశర్ల పల్లి, 21 ఏప్రిల్, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి సేకరించిన వడ్ల ను సాధ్యమైనంత త్వరిత గతిన మిల్లులకు రవాణా చేయాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.సోమవారం నాడు పెద్ద అడిశర్ల పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..ఎట్టి పరిస్థితుల్లోను లారీలు,బండ్లు లేవు అన్న ప్రశ్న తలెత్తకుండా ట్రాన్స్పోర్ట్ గుత్తేదారులు బాధ్యత వహించాల్సి ఉందని రఘు నందన్ సూచించారు. వాతావరణం ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియని పరిస్థితి వల్ల,తూకం ఐన ధాన్యం ను ఎప్పటికప్పుడు ఆలస్యం చేయ కుండా సత్వరమే మిల్లుల కు తరలించాలని పి పి సి నిర్వాహకులకు స్పష్టం చేశారు.రైతులకు తాగు నీరు,నీడ కోసం టెంట్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక మిల్లు కు చేరిన ఓ లారీ ట్రక్ షీట్ ను తనిఖీ చేశారు. రఘునందన్ వెంట ఆర్ ఐ కే వెంకటేశ్ పాల్గొన్నారు,

## నేడు కట్టంగూర్ లో భూభారతి పై అవగాహన సదస్సు

ఎమ్మెల్యే వీరేశం రాక

**కట్టంగూర్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** మండల కేంద్రమైన కట్టంగూర్ లోని మండల తహసిల్దార్ కార్యాలయంలో సాయంత్రం నాలుగు గంటలకు భూభారతి కార్యక్రమం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల ప్రజలకు, రైతులకు ప్రజా ప్రతినిధులకు మరియు మాజీ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ఆదర్శ రైతులకు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అందరు పాల్గొనవలసినదిగా పెద్ది సుక్కయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# భూ సమస్యలకుభూ భారతి చట్టం శాశ్వత పరిష్కారం





**- ఆధార్ లా భూధార్.**

**- గ్రామ స్థాయి లో గ్రామ రికార్డులు నిర్వహణ.**

**- జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్....**

*.కోదాడ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:*

భూ భారతి చట్టం2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిస్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం పట్టణంలోని ఆర్ ఎస్ వి పంక్షన్ హాల్, అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ లోని వేర్ హౌసింగ్ గిడ్డంగులలో నిర్వహించబడిన భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. భూ భారతి చట్టం, చట్టం అమలుకు తక్కువ కాలంలోనే నియమాలు రూపొదించటం, చట్టం అమలు పర్చటానికి క్షేత్ర స్థాయి అధికారులు ఏర్పాటు, భూ సమస్యలను దరఖాస్తు చేసుకొనుటకు భూ భారతి పోర్టల్, సమస్య లను పరిష్కరించేందుకు అధికారుల అధికారాలు అనే నాలుగు మూల స్తంబాల ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏప్రియల్ 14 న భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందన్నారు. తదుపరి రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని ఇప్పుడు మండల స్థాయి లో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో,అవగాహన సదస్సు లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని, ప్రతి సమస్యని కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి జిల్లా కేంద్రానికి వచ్చి సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలంటే చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రికరణ జరుగుతుందని, సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయి లో పరిష్కరించవచ్చు అన్నారు. త్వరలో గ్రామ స్థాయి లో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారినీ నియమించనున్నట్లు తెలిపారు.భూ భారతి చట్టం ఏప్రియల్ 14 న ప్రారంభించి నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని ,తదుపరి ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో అమలు చేస్తారని, అక్కడ ఏమైనా సమస్యలు పరిస్కారం కాకపోతే భూ భారతి చట్టంలో మార్పులు తెచ్చి భూ సమస్యలు పరిష్కరిస్తారన్నారు.తదుపరి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం లో భూ భారతి చట్టం అమలు జరుగుతుందన్నారు. రైతులుభూమిని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తారని, చాలా మందికి బ్రతకడానికి భూమినే ఆధారం ఆ భూమి తమదని నిరూపించు కునేందుకు పట్టాదారు పాస్ బుక్ ఉండాలని, భూ భారతి చట్టం ద్వారా 13 (బి) లకు పాస్ బుక్ నందు అలాగే 2020 అక్టోబర్ లో 2014 జూన్ 2 కి ముందు సాదా కాగీతం, స్టాంప్ పేపర్ పై కొనుగోలు చేసి 12 సం. లు సాగు చేస్తున్నవారు ధరఖాస్తు చేసుకున్న సాధాబైనామా ధరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టాదార్ పాస్ బుక్ నందు అప్డేట్ చేస్తామని ,ఈ అవకాశం ధరణిలో లేదు అని తెలిపారు.గతంలో కుటుంబంలో కొంతమంది మాత్రమే భూమిని పట్టా మార్పిడి చేసుకునేవారని, భూ భారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం పౌతి అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికి గ్రామ పంచాయతీలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చు అని అలాగే పౌతి అమలు అయినా తర్వాత కూడా మార్పులకి అప్పీల్ చేసుకోవచ్చనీ ఈ అవకాశం ధరణి లో లేదన్నారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించి ప్రతి రైతు కి 1 బి అందజేస్తామని, ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు.విస్తీర్ణం లో మార్పులు,మిస్సింగ్ సర్వే నెంబర్, సవరణలు లాంటిప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొదించినట్లు తెలిపారు.ఆధార్ కార్డు వలె ప్రతి ఒక్కరి భూమికి భూధార్ అనే యూనిక్యూ నెంబర్ ఇచ్చి, ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేస్తామని, తదుపరి ప్రజలు పోర్టల్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలి పారు. రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు. ఆర్ డి ఓ సూర్యనారాయణ సెక్షన్ ల వారీగా భూ భారతి చట్టం పై పిపిటి ద్వారా ప్రజలకి వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు, తహసీల్దార్లు వాజీద్ అలీ,హిమబిందు ఎంపిడిఓ రామచంద్రరావు,అనంతగిరి స్పెషల్ అధికారి శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ రమాదేవి,రెవిన్యూ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు వద్దు, ప్రభుత్వ పాఠశాలలు ముద్దు



*తుర్కపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

"ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని గజిటెడ్ హెచ్ఎం రాంపల్లి శ్రీనివాస్ అన్నారు సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యా అర్హతలు, సుదీర్ఘ అనుభవం గల ఉపాధ్యాయులచే ప్రభుత్వ పాఠశాలలో బోధన నిర్వహిస్తున్నట్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్స్ అందజేస్తున్నట్లు, మధ్యాహ్నా ఉచిత భోజనము వారానికి మూడు గుడ్లు, రుచికరమైన, సూచికరమైన భోజనం అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల అభ్యాసన స్థాయి మెరుగు కోసమై ఇంటింటికి సందర్శన, జిల్లా స్థాయిలో సైన్స్ ఫెయిర్ లో బహుమతులు, అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నట్లు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

*ఆలేరు ఏప్రిల్ 21 ప్రభాతవార్త*



వ్రరంగల్ లో ఈ నెల 27న నిర్వహించనుబీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ పట్టణం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ. రజతోత్సవ సభలో మాజీ సీఎం, పార్టీ అధినేత కేసీఆర్ ప్రసంగిస్తారని, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశం లో గొర్ల కాపరి సంఘం జిల్లా డైరెక్టర్ జెల్లీ నర్సింహులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్,జుకంటి ఉప్పలయ్య, దయ్యాల సంపత్, చీమ్మి శివమల్లు,పెద్ద ఉప్పలయ్య,ఆలేటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు ఇంకా మెరుగుపడాలి

*మోటకొండూర్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త*



వైద్య సేవలు ఇంకా మెరుగు పడాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్ అన్నారు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అనంతరం అవుట్ పేషంట్, ఇన్ పేషంట్ రిజిస్టర్, అన్ని రకాల ల్యాబ్ రిజిస్టర్స్ , ఫార్మసీ స్టాక్ రిజిస్టర్స్, టీబి రిజిస్టర్ల ను తనిఖీ చేశారు సమయపాలన పాటించాలని వైద్య సిబ్బంది సూచించారు ఆస్పత్రి ఫ్యాకల్టీ బాగుందని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ విజయ్, డాక్టర్ మోజస్ రాజ్, హెచ్ ఈ ఓ నరసింహ, సూపర్వైజర్ సుగుణ, ఫార్మసిస్ట్ మమత, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్,సుభాషిని , ఎల్డిసి సందీప్, ఆయా జయమ్మ తదితరులు ఉన్నారు

## తుర్కపల్లి మండలంలో భారీ వర్షం

*తుర్కపల్లి, ఏప్రిల్ 21 ప్రభాత వార్త*



త్తుర్కపల్లి మండలం వాసాల మర్రి, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో సోమ వారం సాయంత్రం వడగళ్ల వాన కురిసింది. గోటీల సైజులో రాళ్ల పడడంతో పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. తుర్కపల్లి మండల కేంద్రంలో భారీ ఈదురు గాలులు వీచాయి. పంటలు పూర్తిగా దెబ్బ తినడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు "ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు

# పెండింగ్ కేసుల పరిష్కారంలో న్యాయవాదుల సహకారం

**పెండింగ్ కేసుల పరిష్కార సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్**

*హుజూర్ నగర్ టౌన్, , ప్రభాత వార్త :*





హుజూర్ నగర్ లో న్యాయమూ ర్తిగా విధులు నిర్వర్తించిన మూడు సంవత్స రాల కాలంలో పెండింగ్ కేసుల పరిష్కా రం కొరకు హుజూర్ నగర్ న్యాయవా దులు తనకు అందించిన సహకారం మరువలేనిదని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్ అన్నారు. బదిలీ పై వెళ్తున్న ఆయనకు హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో న్యాయవాదులు సోమవారం వీడ్కో లు కార్యక్రమంలో భాగంగా న్యాయ మూర్తి దంపతులను ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను 2022 వ సంవ త్సరంలో పదవీ బాధ్యతలు స్వీక రించినప్పుడు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో 1067 కేసులు పెండింగ్ లో ఉన్నాయని కేసులలో చాలా పరిష్క రించి వాటిని 300 కు తీసుకువచ్చా నన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో కేసుల భారం అధికంగా ఉండటం తో అక్కడి నుండి 500 కేసులు ఈ కోర్టుకి బదిలీ చేయబడ్డాయని ప్రస్తు తం ఆ కేసులతో కలుపుకొని ఈ కోర్టు లో 800 కేసులు పెండింగ్ లో ఉన్నా యన్నారు. 2014లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం కాగా తాను పదవీ బాధ్యతలు స్వీకరించేటప్పటికి కొన్ని కేసులు న్యాయమూర్తి ముందుకు రా నే రాలేదని వాటి వాయిదాలు సెక్షన్ లోనే వేసే వారిని ఆ విధానానికి స్వస్తి చెప్పి తాను అన్ని కేసులను న్యాయ మూర్తి ముందుకు వచ్చే విధంగా ప్రత్యే క చర్యలు తీసుకున్నానన్నారు.10 సం వత్సరాలకు పైగా దీర్ఘకాలం పెండింగు లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించి అలాంటివి పెండింగ్ కేసు లు లేకుండా పనిచేయడం జరిగింద న్నారు. ఈ విషయంలో తనకు హైకో ర్టు న్యాయమూర్తులు ప్రత్యేక ప్రశంసా పత్రం సైతం ఇచ్చారని ఆ విషయం లో పూర్తి సహకారం అందించింది ఇక్క డి న్యాయవాదులేనన్నారు. కేసులో ఉన్న సాక్షాధారాలను బట్టి తీర్పులు వెలువరించవలసి ఉంటుందని అలా కొన్ని కేసుల లో శిక్షలు కూడా విధిం చానని అది తన ఉద్యోగ ధర్మంగా నిర్వర్తించిన విధే తప్ప వ్యక్తి గతం కాదన్నారు. భూసేకరణలో తమ ఆస్తు లను పోగొట్టుకొని పరిహారం పొందడా నికి సంవత్సరాల తరబడి కోర్టు చు ట్టూ తిరుగుతున్న రైతుల బాధలను గుర్తించి ఆ కేసులను త్వరి తగతిన పరిష్కరించడానికి ప్రయత్నించాన న్నారు. జూనియర్ న్యాయవాదులు వృత్తి పరంగా మెలకువలు నేర్చుకొని ఉన్నత న్యాయస్థానాలు ఇస్తున్న తీర్పులను నిరంతరం చదివి న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకోని రాణిం చాలని సూచించారు. అనంతరం న్యాయవాదులు న్యాయ మూర్తి దంపతులు జిట్టా శ్యామ్ కుమార్ లావణ్య లను గజమాల శాలువాలు, బొకేలు పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో బార్ అసోసియేషన్ అధ్యక్షు లు సాముల రాంరెడ్డి, న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు, కాల్వ శ్రీని వాస రావు, రవికుమార్, ఎంఎస్ రాఘ వరావు, నట్టే సత్యనారాయణ, అంబ టి శ్రీనివాస్ రెడ్డి, ధూళిపాళ శ్రీనివాస రావు, కుక్కడపు బాలకృష్ణ, చల్లా కృష్ణయ్య, జక్కుల నాగేశ్వర రావు, మీసాల అంజయ్య, ఏజీపీలు రేణుకా దేవి, సురేష్ కుమార్, మహిళా న్యా యవాదులు సుంకరి ప్రదీప్తి, కోలా రమాదేవి, మంత్రి ప్రగడ దీపిక, జుట్టు కొండ సంధ్య, పాతపాటి శృతి, ఇతర సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న రాయితీలను వెంటనే విడుదల చేయాలి

## -రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లంపట్ల వెంకన్న

*మిర్యాలగూడ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌళిక వసతులు కల్పనతో పాటు దళితులకు మిగులు భూములకు ఇండ్లపట్టాలను వెంటనే పంపిణీ చేయాలని దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్‌పిఎస్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులువల్లంపట్ల వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కివినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రంగాల్లో ఉపాధి కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకంలో రాజకీయజోక్యాన్ని తగ్గించాలని, ఎస్సీ పరిశ్రమల విభాగంలో పెండింగ్‌లో ఉన్న రాయితీలను వెంటనే విడుదలచేయాలని, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్‌ల ద్వారా మౌళిక వసతులు కల్పించాలన్నారు. గ్రామాలలో




అక్రమణకు గురవుతున్న చెరువు భూములను కాపాడాలన్నారు. పలు, కుల, ప్రజాసంఘాల నాయకులు లింగానాయక్, జిల్లా యాదగిరి, దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్‌పిఎస్) మిర్యాలగూడ డివిజన్ కన్వీనర్ అందుగుల సైదులు,సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఛలో వరంగల్ మహాసభను విజయవంతం చేయాలి

## -48 వార్డుల్లో జెండా అవిష్కరానికి దిమ్మెలు సిద్దం

*మిర్యాలగూడ, ఏప్రిల్ 21 ప్రభాతవార*

ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బిఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలనిబిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్‌లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మఖ్యమంత్రి కెసిఆర్ అధ్వర్యంలో 24 ఏళ్ల క్రితం స్థాపించిన పార్టీ 25వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా బిఆర్‌ఎస్ పార్టీఅధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చిసభను విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఈనెల 27న 25వ వార్షికోత్సవ జెండా అవిష్కరణ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేనల్లమోతు భాస్కర్‌రావు అధ్వర్యంలో పట్టణంలోని 48 వార్డుల్లో జెండా దిమ్మెల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జెండా దిమ్మెల వద్ద జరిగే పనులను



బిఆర్‌ఎస్ రాష్ట్రనాయకులు నాగార్జుచారి, పట్టణ అధికారప్రతినిధులు పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ మగ్దూంపాషా,మాజీ ఫ్లోర్ లీడర్ ఇలియాస్‌ఖాన్, వార్డు అధ్యక్షులు సైదాచారి, నెరెళ్ల శివకుమార్, బంటు నాగయ్య, రవీందర్, అంజయ్య, అంజి, శ్రీను, దుర్గ, బిఆర్‌ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి

## సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి

*. త్రిపురారం. ప్రభాతవార్త:*

సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం,సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా ఐఎన్టీయూసీ పనిచేయాలని సిఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సంఘం సాగర్ నియోజకవర్గస్థాయి సదస్సు ను ఆయన జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా నాలుగు నల్ల చట్టాల్ని తీసుకువచ్చిందని, వాటి రద్దు కొరకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కార్మిక చట్టాల పకడ్బందీ అమలుతోపాటు, వేతన ఒప్పందాలు, సమాన పనికి సమాన వేతనం, వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగులను తగ్గించకుండా, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయకుండా సంఘం పనిచేయాలన్నారు. అనంతరం నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయకును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర గాని నాగన్న గౌడ్,పిసిసి డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి, పిసిసి కార్యదర్శి



కొండేటి మల్లయ్య, హాలియా ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముడిమా ళ్ళ బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ లు మర్ల చంద్రారెడ్డి, నరేందర్, నాయకులు గోపగాని శ్రీనివాస్, సంఘం నియోజకవర్గ అధ్యక్షు లు అన్వర్, మల్లేశ్వరి, ఎంపిటిసి అంబటి రాము, వివిధ పరిశ్రమల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల ప్రాముఖ్యత వివరించండి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

శిశువు జన్మించినప్పటి నుండి రెండు సంవత్సరాల లోపు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని దామరచర్ల సిడిపిఓ చంద్రకళ అన్నారు. సోమవారం మండలం చెన్నాయి పాలెం సెక్టార్ పరిధిలో మాటూర్1 అంగన్వాడి కేంద్రం లో నిర్వహించిన సెక్టార్ స్థాయి పోషన్ పక్వాడ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీ, బాలింతలకు పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలన్నారు. కిశోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ బాల్యవివాహాల నియంత్రణ, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ఎన్ వెంకటమ్మ, వైద్యారోగ్య సిబ్బంది శ్రవణ్, అంగన్వాడీ టీచర్స్ లు అరుణ, నీలాబాయి, లక్షి ్మ తదితరులున్నారు.



## మిర్యాలగూడ వార్త

# ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

## -మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో యాదవుల అధ్వర్యంలో నిర్వహించిన గంగమ్మ తల్లి జాతరలో మాజీ ఎమ్మెల్యేలునల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు, యాదవ సంఘం సోదరులుగంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతుబంధుసమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, బిఆర్‌ఎస్‌మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, చిమట మల్లయ్య, కంపసాటి మధుసూదన్, రవి, గిరి తదితరులు పాల్గొన్నారు

# పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం

*తిరుమలగిరి ఏప్రిల్ 21 ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 15 నెలల నుండి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ పూర్తిచేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు 500 గ్యాస్ తో పాటు రాజీవ్ యువ వికాసం యువకులకు చేయూతనిస్తుందని ఆయన చెప్పారు తుంగతుర్తి నియోజకవర్గంలో పంటలు ఎండిపోయే దశలో ఉండి ఎండిపోతున్నా క్రమంలో జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ఎస్సారెస్పీ ద్వారా నీళ్లు అందించామని విక్కేరు వాగులకు కూడా నీళ్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ దే అని ఆయన చెప్పారు ఉగాది నుండి ప్రజలకు సన్నబియ్యం అందించి దేశంలోనే ఆదర్శంగా ఉందన్నారు గత ప్రభుత్వం ధరణి పేరుతో ప్రజలను మోసం చేస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు మేలు జరిగే ఉద్దేశంతో భూభారతి తీసుకొచ్చి ఎలాంటి భూ తగాదాలు లేకుండా చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు సూర్యాపేట జిల్లా వాసి తుంగతుర్తి నియోజకవర్గ తాటిపాముల ముద్దుబిడ్డ ఉత్తంకుమార్ రెడ్డి జన్మస్థలం తాటిపాముల గ్రామంలో 16 కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణానికి నేడు శంకుస్థాపన కార్యక్రమానికి ఉత్తంకుమార్ రెడ్డి వస్తుండు కనుక తుంగతుర్తి నియోజకవర్గం నుండి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు తాటిపాముల గ్రామంలో 60 లక్షల సిసి రోడ్లు వాటిలోనే భాగంగా 500 మందికి కుట్టు మిషన్లు అందజేస్తే కార్యక్రమం ఉందని ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్ జమ్మిలాల్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ జై భీమ్ మండల కోఆర్డినేటర్ ఎర్ర యాదగిరి వంగాల దానయ్య పత్తేపురం సుధాకర్ గజ్జి లింగన్న కృష్ణ నాయక్ నాయని కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్టకు రెండు లక్షల ఆర్థిక సహాయం



మఠంపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

.మఠం పల్లి మండలం గుండ్లపల్లి గ్రామం లో ఇటీవల ప్రతిష్ట చేసి25 అడుగుల శ్రీ ఆంజనేయ స్వామి ఏకశిల విగ్రహ ఆలయ అభివృద్ధి కోసం మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మేళ్లచెరువు యాజమాన్యం రెండు లక్షలు ఆర్థిక సహాయం సోమవారం గ్రామస్తులకు అందజేశారు . రెండు లక్షల రూపాయలు చెక్ ని సంస్థ యూనిట్ హెడ్ యన్.శ్రీనివాసరావు ఆలయ కమిటీ కి అందచేసారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంస్థ యొక్క సామాజిక కార్యక్రమములలో భాగంగా అన్న దాన కార్యక్రమమునకు ఆర్థిక సహాయం అందిచడం జరిగింది అని అన్నారు, సి.యస్.ఆర్ నిధుల నుంచి పరిసర గ్రామల యందు అభివృద్ధి కోసం సంస్థ ఎప్పుడు ముందు వుంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజా ప్రతినిధి గుండా బ్రహ్మారెడ్డి, సంస్థ జనరల్ మేనేజర్ శ్రీరామ్ ఏజీఎం శ్రీనివాసరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



నేరేడుచర్ల ఏప్రిల్ 21 ప్రభాతవార్త

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్ రాజ్యలక్ష్మి మ్ అన్నారు,పోషణ పక్వాడ్ లో భాగంగా సోమవారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల ఉన్నత పాఠశాలలోకిషోర్ బాలికలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు,రక్తహీనత కు గురికాకుండా ఎలాంటి ఆహారం తీసుకోవాలి చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు ఆరోగ్యకరమైన అలవాట్ల ద్వారానే ఆరోగ్యంగా ఉంటామని ఆకుకూరలు, పండ్లు చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు ఎలిజబెత్ ,వెంకటరమణ చంద్రకళ ఆయా విజయలక్ష్మి మ్ పాల్గొన్నారు.

## గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే

తుర్కపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం మోతీరామ్ తండాలో గిరిజనులతో కలిసి సన్నబియ్యంతో సహపంక్తి భోజనాన్ని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం గిరిజనులకు, పేదలకు ఒక వరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు .రైతులందరికీ రుణమాఫీ, రైతుబంధు అందజేస్తున్నట్లు తెలిపారు. త్వరలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూభారతి తీసుకొచ్చినట్లు తెలిపారు. రైతులను అన్ని రకాలుగా ఆదుకునే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ల్యూసీ లక్ష్మీ మ్బాయి ,ఏవో ఉమాక్షి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి



నరసింహులు, మాజీ సర్పంచులు సోక్కుల మోహన్ రెడ్డి, సోమల వెంకటేశం, ఏలగల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, సుదర్శన్ గౌడ్, బొత్త రాములు, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రఘు ,యూత్ అధ్యక్షుడు రమేష్, పాల్గొన్నారు

## శ్రీ చైతన్య పాఠశాలలో జేఈఈ మెయిన్స్ సంబరాలు



నేరేడుచర్ల ఏప్రిల్ 21 ప్రభాతవార్త

జేఈఈ మెయిన్స్ ఫలితాలలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల స్థానిక పాఠశాలలో సంబరాలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ ఆల్ ఇండియా టాప్ 100లోపు 10 ర్యాంకులు ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా టాప్ 500 లోపు 31 ర్యాంకులు 1000 లోపు 40 ర్యాంకులు శ్రీ చైతన్య విద్యార్థులు సాధించార ని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ శ్రీవిద్య డీజియం సుధాకర్ ఆర్ఐ సుజిత కోఆర్డినేటర్ నాగేశ్వరరావు హై స్కూల్ డీన్ విజయకృష్ణ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## పరీక్షా ఫలితాలు జీవితాన్ని నిర్దేశించవు పరీక్షలు విలువలకు కొలమానము కావు

### ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైలర్ వీరవల్లి శ్రీలత

నేరేడుచర్ల ఏప్రిల్ 21 ప్రభాతవార్త



విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ఫలితాలు ఒక కొలమానము మాత్రమేనని విలువలకు కొలమానము కాదని జీవితాన్ని నిర్దేశించవని ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైలర్ వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు సోమవారం అన్నారు,ప్రతి ఒక్కరూ ఇంటర్ పరీక్ష ఫలితాల గురించే ఆలోచిస్తున్నారని. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే ఒక నాణానికి బొమ్మ బొరుసు ఎలాగో, ఒక రోజుకి రాత్రి పగలు ఎలాగో పరీక్షలు రాసిన ప్రతి ఒక విద్యార్థి కొంతమంది పాస్ అవుతారు కొంతమంది ఫెయిల్ అవుతారు. పరీక్షల్లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ముందు తరగతులు వెళ్తూ వాళ్ళ భవిష్యత్తును బంగారు బాటను చేసుకుంటారు, కానీ ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశకు గురవుతారు ఎందుకు నిరాశ చెందుతారు ఈ ఒక్క పరీక్ష మీ జీవితాన్ని నిర్దేశించదు కదా ఒక్క ఫెయిల్యూర్ వల్ల జీవితం ఆగిపోదన్నారు,జీవితం చాలా పెద్దది ఇంకా ఎన్నో సాధించే భవిష్యత్తు మీ కళ్ళ ముందు ఉంది జీవితం ప్రతి ఫెయిల్యూర్ కి మరొక అవకాశం ఇస్తుంది. అలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలి కానీ అక్కడితో ఆగిపోకూడదని అనాలోచితం నిర్ణయాలు తీసుకొని కుటుంబ సభ్యులను బాధపెడుతూ మీరు బాధపడవద్దని, సమాజంలో ఎంతోమంది గొప్ప గొప్ప వారు కూడా ఎప్పుడో ఒకసారి ఓడిపోయి గెలిచిన వారి అలా అని ఎవరు ఓడిపోవద్దని, మనిషి పుట్టిన దగ్గర్నుంచి చనిపోయే వరకు ఎన్నో రకాల పరీక్షలను ఎదుర్కొంటూనే ఉంటాడు ఓడిపోయామని అక్కడే ఆగకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని. ప్రాణం చాలా విలువైనది పరీక్ష పోతే మళ్ళీ రాసుకోవచ్చు. జీవితం ఎన్నో రకాల అవకాశాల్ని మనకు ఇస్తూనే ఉంటుంది, ఒక అవకాశం చేజారితే మరొక అవకాశం తప్పకుండా ఉంటుంది,ఒక్కొక్కసారి ఫెయిల్యూర్ నుంచి వచ్చే విజయం కూడా చాలా గొప్పగా ఉంటుంది. ఎన్నో సాధించే భవిష్యత్తు మీ కళ్ళ ముందు ఉంది విస్మరించకండి ధైర్యంగా ఉండి లక్ష్యం తో ముందుకు వెళ్లాలని సూచించారు

## హుజూర్ నగర్ వార్త

## రాజీవ్ యువశక్తి దరఖాస్తులను ఎ మండల పరిషత్‌లో ఇవ్వాలి



మేళ్లచెరువు ఏప్రిల్ 21 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల స్థాయి గ్రామ పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ రాజీవ్ యువశక్తి పథకం కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న వారంతా మండల పరిషత్ కార్యాలయంలో అట్టి దరఖాస్తులను వెంటనే ఇవ్వాలని కోరారు. మండలంలో 1844 మంది దరఖాస్తులను ఆన్‌లైన్ చేశారని, 1376 మంది మాత్రమే మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేశారని, ఇంకా 4 68 మంది తమ తమ దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయంలో ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా, ఫొటో, ఆన్‌లైన్ కాపీ జత చేసి వెంటనే ఇవ్వాలని కోరారు. తదుపరి మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల గురించి, నర్సరీలు, మంచినీటి పథకాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో మహ్మద్ అబ్దు ల్ ఫరీద్,ఆకాశపు పవన్‌కుమార్,షేక్ మోసిన్,పందిళ్లపల్లి గురవారెడ్డి,కొత్త ఉపేందర్,కనిశెట్టి నాగేంద్రబాబు,బండి రామకృష్ణ,బానోతు సునిత,కాంపాటి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్యాంకుమార్,గోరుగంటి దీప్తి,చక్కెర రాజశేఖరరెడ్డి,షేక్ అబ్దుల్ రహమాన్ పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ శ్రీనివాస్ 4 వ వర్ధంతి




హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

:హుజూర్ నగర్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మిత్రుడు వెంపటి శ్రీనివాస్ 4వ వర్ధంతి సందర్భంగా సోమవారం హుజూర్ నగర్ పట్టణం లోని టీజేఏ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ కార్యాలయం లో అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో దివంగత వెంపటి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ కరోనా సమయంలో వృత్తిపరంగా పనిచేస్తూ కరోనా తో మిత్రులు వెంపటి శ్రీను మరణించడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థన చేస్తున్నట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యా పేట జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు షేక్ నవాబ్ జాని, బయ్యారపు రవీంద్ర, నందిగామ నాగేంద్ర కుమార్, కొత్తపల్లి మధుసూదన్, కొల్లోజు నాగేంద్రాచారి తదితరులు పాల్గొన్నారు

## ఉచిత మధుమేహ వైద్య శిబిరం

మఠంపల్లి,ఏప్రిల్ 21 ప్రభాతవార్త.

మండలంలోని నాగార్జున సిమెంట్స్ పరిశ్రమ వైద్యశాలలో సోమవారం విజయవాడలోని నాగార్జున హాస్పిటల్ వైద్యులచే బ్లూక్రాస్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో 50 మందికి పైగా రోగులను పరీక్షి ంచి 30 వేలవిలువ చేసే మందులను నాగార్జున హాస్పిటల్ వారు అందించారు. ఈ సందర్భంగా పరిశ్రమ సీనియర్ ప్రెసిడెంట్ చక్రధర్ మాట్లాడుతూ పరిశ్రమలో ఇలాంటి వైద్య క్యాంపులు తరచూ జరుగుతుంటాయని తెలిపారు.త్వరలో వాసన్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఐ క్యాంపు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాగార్జున హాస్పిటల్ డాక్టర్ జి హిమబిందు. సీనియర్ డి జి ఎం హెచ్ ఆర్ సతీశ్,దస్తగిరిరెడ్డి, పరిశ్రమ డాక్టర్ శ్రీహరి రావు, బ్లూక్రాస్ సంస్థ ప్రతినిది పి.రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత పాలకులు ఇద్దరూ ఇద్దరే

- భూమి లేదు... పైసలు లేవు... రైతులకు మనోవేదన
- అధికారుల నిర్లక్ష్యానికి ఏడేళ్ల నిరీక్షణ..



*రాజపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

గత, ప్రస్తుత పాలకులు అన్యాయానికి గురైన రాజపేట మండలంలోని భూనిర్వాసితులను పట్టించుకోకపోవడం, న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరగడం చూసిన తెలిసిన తెలిసిన వారందరూ అయ్యో పాపం అంటున్నారు. రాజపేట మండలంలో కాల్వ కింద భూములు కోల్పోయిన రైతులకు విచిత్ర సమస్య ఎదురైనది. కాలువ కింద తమ భూములు కోల్పోగా పరిహారం ఇవ్వలేదు. భూమి పాస్ బుక్కులో కట్ చేశారు. భూమి లేక, పైసలు రాక రైతుల బాధలు వర్ణనాతీతమయ్యాయి. కాలేశ్వరం 15 కెనాల్ కాల్వ కింద అప్పటి ప్రభుత్వం 800 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. రైతులకు ఎకరాకు 7,80,000 చెల్లించేందుకు అంగీకారం తీసుకొని ఆలేరు, యాదగిరిగుట్ట, తుర్కపల్లి, రాజపేట మండలాల్లో భూసేకరణ చేపట్టారు. మండలంలో సింగారం,మల్ల గూడెం, కొండ్రెడ్డి చెరువు, నర్సాపురం, బేగంపేట చల్లూరులో భూమి సేకరించింది. బేగంపేట, చల్లూరు రైతులకు 72 ఎకరాలకు 115 మంది రైతులకు ఐదు కోట్ల రూపాయలకు పరిహారం చెల్లించాల్సి ఉన్నది. సర్వే నెంబర్ ఫ్రీజ్ తో అవస్థలు... బేగంపేట, చల్లూరు గ్రామాలలో కాల్వ కింద భూమి కోల్పోయిన రైతులకు మిగతా భూమికి కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాల్వ కోసం సేకరించిన భూములలో సర్వే నెంబరు లో పోయిన భూమి తో పాటు రైతుకు ఉండబడాల్సిన భూమి కూడా ఫ్రీజ్ చేయడంతో రైతుబంధు రాక, అమ్ముకోవడానికి వీలు లేకుండా అవసరాలు తీరకుండా ఇరిగేషన్ నోషనల్ ఖాతాలోకి వెళ్లిపోయిందని అధికారులు చేసిన తప్పిదాలతో రైతులకు తిప్పలు తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు . మాభూమి మాకు ఇవ్వండి.... కాల్వ కింద కోల్పోయిన భూములకు డబ్బులు కొరకు ఏడు సంవత్సరాలు నుంచి ఎదురుచూస్తున్నామని బేగంపేట రైతులు బిచ్చాల ప్రభాకర్,నీల ఉప్పలయ్య, రాగుల బిక్షపతి, ఒరుగంటి యాదగిరి, నగరం కలమ్మ, ఒరుగంటి సత్తమ్మ, గోనె అంజమ్మ, గోనె



కొమురెల్లి, ఒరుగంటి బాల నరసయ్య, ఆకుల గోపాల్ తెలిపారు. మాభూమి మాకు ఇవ్వాలని ఏళ్ల తరబడి రైతుబంధు కోల్పోయామని పరిహారం డబ్బులు అందక ఇబ్బందులు పడ్డామని మాభూమి మాకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అధికారుల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి అని పరిహారం ఇస్తా అని ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. రెవెన్యూ సదస్సులలో సరి చేయాలి... భూభారతి అమలులో భాగంగా నిర్వహించే రెవెన్యూ సదస్సులలో రైతు సమస్యలు పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం కోరారు. బేగంపేట గ్రామంలో ఇరిగేషన్ ఖాతాలోకి రైతుల భూములు వెళ్లాయని పరిహారం చెల్లించి భూములు ఫ్రీజ్ నుంచి తొలగించాలని కోరారు. గంధ మల్ల రిజర్వాయర్ సామర్థ్యం తగ్గించినందున కాలువలకు రీ సర్వే చేయించి భూమి అవసరం లేకుంటే రైతులకు భూమి రిటర్న్ ఇవ్వాలని జిల్లా అధికారులు వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరారు. పరిస్థితులపై వెంటనే స్పందించి ఏడు సంవత్సరాలుగా నష్టపోతున్న రైతుల ను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## యాదగిరి గుట్ట



వార్త

## ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ పై పోటీలు



*రాజపేట, ఏప్రిల్ 21 ప్రభాతవా ర్త*

రాజపేట మండలం రఘునాథపురం ఉన్నత పాఠశాలలో సోమవారము ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ మతసామరస్యం పై అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులకు నిర్వహిస్తూ వ్యాసరచన పోటీలు చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మతసామరస్యం పై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. భిన్నత్వంలో ఏకత్వంపై విద్యార్థులు చిత్రాలను గీసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రకటించి అందజేశారు. ఈ కార్యక్రమంలో వి. శివరామకృష్ణ, కే. శ్రీనివాస చారి, ఆర్. అపర్ణాదేవి, కే. సత్యనారాయణ, ఎస్. వెంకటేశ్వర్లు, డి. జయప్రద, ఎం. సునీత, వై. సమ్మిరెడ్డి, టి. శ్రీహరి, ఎస్ సుబ్బరాజు బి స్వప్న వై. యాదయ్య, ఆర్. సరిత, వై. బాలకృష్ణ, జె. మోనిక, ఎన్. కృష్ణమూర్తి, కే. మనోహర్, టీ. మనిషా తదితరులు పాల్గొన్నారు.

## కాల్వల ద్వారా పండిన వరి పంట బియ్యంతో భోజనం చేయాలి



*రాజపేట ఏప్రిల్ 21 ప్రభాతవా ర్త*

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రాజపేట మండలంలో కాల్వల ద్వారా వండిన వరి పంట బియ్యం తో భోజనాలు చేస్తే రైతులు మండల ప్రజలు సంతోషిస్తారని టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ ఎద్దేవా చేశారు. సోమవారం రాజపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి ్మ ద్వారా తులం బంగారం అందజేసిన పేదింటి ఆడపిల్ల ఇంట్లో భోజనం చేయాలని, పూర్తి రుణమాఫీ చేసిన గ్రామాలలో భోజనం చేస్తే బాగుంటుందని, ఆడపిల్లలకు స్కూటీ ఇచ్చిన ఇంటికి వెళ్లి వారితో కలసి భుజించాలని తిరుమలేష్ అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి భోజన కార్యక్రమం చేపడితే తాము కూడా తప్పకుండా పాల్గొంటామని రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ పక్షాన తిరుమలేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు వివిధ వీరేశం, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిలా భాస్కర్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జశ్వంత్, బిల్ల కుదురురాజు, ఉల్లి రమేష్ గౌడ్, గుంటి కృష్ణ, నర్సింలు నాయక్, అంకతి సుదర్శన్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గవ్వల నర్సింలు తదితరులున్నారు.

## రైతు కుటుంబానికి మల్లేశం ఆర్థిక సాయం



*రాజాపేట, ఏప్రిల్ 2 ప్రభాత వార్త*

ర్తాజాపేట మండలం రేణుకుంట గ్రామంలో ఇటీవల పిడుగు పాటుకు రైతు బండి మల్లయ్య కు చెందిన 60 మేకలు, గొర్రలు మృతి చెందగా సోమవారం ఈ విషయం తెలుకున్న టిఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు ఇంచార్జి క్యామ మల్లేశం రైతు మల్లయ్య నీవాసానికి వెళ్లి ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెపుతూ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ , మాజీ సర్పంచ్ బూరుగు భాగ్యమ్మ నర్సింహా రెడ్డి , పి. ఎ. సి. ఎస్. బ్యాంక్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, రాజాపేట మండల కురుమ సంఘం అధ్యక్షులు వస్పరి సుధాకర్, భువనగిరి యాదగిరిగుట్ట మాజీ జడ్పీటీసీలు సుబ్బురు బీరు మల్లయ్య, తోటకూరి అనురాధ బీరయ్య, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య , జిల్లా కురుమ సంగం అధ్యక్షులు గవ్వల నర్సింహులు, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు, జాల మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, గొర్రె కాపర్ల సంగం డైరెక్టర్ జెల్లీ నర్సింహులు, మాసాయి పేట మాజీ సర్పంచ్ నర్సింగ్ రావు , భువనగిరి జిల్లా నాయకులు డా++ రాకెలా శ్రీనివాస్ కురుమ , మంగ వెంకటేష్ కురుమ , రేగు సిద్దులు, బర్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ ఆవిష్కరణ

*రాజాపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల వద్ద సోమవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, రాజాపేట శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమ చట్టం, నియమావళి సంబందించిన ఫ్లెక్సీ, పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఆయా కార్యాలయ ఆవరణలో అతికించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు, బల్ల దామోదర్, బీర్రు సుదర్శన్, జిల్లా కౌన్సిలర్ రాపోలు రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు మిట్ట అంజయ్య, డాక్టర్ బోగ జ్ఞానేందర్, కార్యదర్శి రాములు, కార్యవర్గ సభ్యులు దామోదర్, చంద్రశేఖర్, లక్ష్మయ్య, వీరాస్వామి, సుదర్శన్, రేణికుంట బాద్యులు మహేందర్ రెడ్డి, నమిల బాద్యులు గోవర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.



## బిజెపిలో చేరికలు

*రాజాపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*



కుర్రారం గ్రామం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెంటపర్తి నరేందర్ రెడ్డి, బి. ఆర్. ఎస్. నాయకులు రేకుల పల్లి భాస్కర్ రెడ్డి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరిని రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ కండువా కప్పి ఆహ్వానించారు, ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మేకల రమేష్ , సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాసు రెడ్డి, మాజి అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి, జిల్లా నాయకులు బూరుగు శేఖర్ రెడ్డి, పుట్ట వీరయ్య, దాచేపల్లి శ్రీను, గాండ్ల నర్సింగ రావు,గుజ్జ రామచంద్రం, భూక్యా శ్రీను నాయక్, మెండు భగవాన్ రెడ్డి,మార్క శివ,కోయ మధు,బొంగోని నర్సయ్య, ఉప్పరి మల్లేశం, బూరుగు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం పల్లెపహాడ్, పెద్ద తండా, గంధ మల్ల గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని అన్నారు. నాణ్యమైన వడ్లను అమ్మి మంచి ధరను పొందాలని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీ ్మబాయి ,ఏవో ఉమాశ్రీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, సోక్కుల మోహన్ రెడ్డి, సోమల వెంకటేశం, ఏలగల వెంకటేశ్వర్లు, రాజారాం నాయక్, సుదర్శన్ గౌడ్, బొత్త రాములు, దేవరుప్పల ఐలయ్య, రామగోని వెంకటేష్ గౌడ్, రఘు ,యూత్ అధ్యక్షుడు రమేష్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, బాలు యాదవ్ ,పలుగుల శ్రీనివాస్, పాంగల బాలకృష్ణ, నిఖిల్ గౌడ్ రైతులు పాల్గొన్నారు



# నేడు మిర్యాలగూడ కు మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి రాక

*మిర్యాలగూడ ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి ఈ నెల 22న నిర్వహించ నున్న నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ సమీక్ష సమావేశానికి ఆఘమేఘాల మీద కళాభారతి మినీ ఆడిటోరియంను సిద్ధం చేసిన అనంతరం వేదిక మారింది. మంత్రి ఉత్తమ్ తుఫాన్ లా హెలికాప్టర్ లో తొలుత సూర్యాపేట జిల్లా కోదాడ., హుజూర్నగర్ నియోజకవర్గాల్లో పూర్తయిన తర్వాత మిర్యాలగూడకు మంగళవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు మిర్యాలగూడ వైదేహి వెంచర్ సమీపంలోని హెలిప్యాడ్ లో దిగి అక్కడ నుండి టీఎన్ఆర్ గార్డెన్స్ సమావేశానికి హాజరవుతారని అధికారులు పేర్కొన్నారు. అయితే సమావేశం మున్సిపల్ కార్యాలయంలోనీ మీటింగ్ హాలులో నిర్ణయించి, విద్యుత్ సరఫరాలో ఇబ్బంది కలుగుతున్నదని కళాభారతి ఆడిటోరియంకు మార్చారు. అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఆడిటోరియంలో విద్యుత్, ఎసి, మైక్ సిస్టమ్ అంతా సిద్ధం చేశారు. ఆడిటోరియం లోపల బయట శుభ్రపరచారు. తీరా సమావేశం వేదికను టీఎన్ఆర్ గార్డెన్స్ కు మార్చారు

# లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్‌గా పోలోజు శ్రీనివాసచారి

*చౌటుప్పల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*



లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ జోన్ చైర్ పర్సన్‌గా చౌటప్పల్‌కు చెందిన పోలోజు శ్రీనివాసచారి నియమితులయ్యారు. ఈ మేరకు నల్లగొండలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో లయన్స్ జిల్లా గవర్నర్ రేపాల మధన్మోహన్ ఎన్నిక చేస్తూ ప్రకటించారు. సమాజానికి సేవ చేయాల నే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవాలో 2015లో శ్రీనివాసాచారి సభ్యునిగా చేరారన్నారు. నాటి నుంచి నేటి వరకు క్లబ్ కోశాధికారిగా, అధ్యక్షునిగా, డిసి సభ్యునిగా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం జిల్లా జోన్ చైర్ పర్సన్‌గా నియమిలయ్యారన్నారు. శ్రీనివాసచారి చౌటుప్పల్‌లోని విద్యా నగర్ కాలనీ అభివృద్ధి కమటీ, సాంస్కృతిక కార్యరదర్శిగా, శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థాన డైరెక్టర్‌గా, పెరుమాండ్ల ఆంజనేయ స్వామి దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శిగా, దేవీ కేబుల్ అధినేతగా ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితుడిగా పేరు పడించారు. కాగా తనను జోన్ చైర్మన్‌గా నియమించిన జిల్లా గవర్నర్ రేపాల మధన్మోహన్‌కు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా లయన్స్ జోన్ చైర్మన్‌గా నియమితులైన పోలోజు శ్రీనివాసచారిని విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, అందోజు నాగభూషణము, పోలోజు రాజుచారి, పోలోజు వెంకటాచారి, లింగస్వామిలు సోమావారం శ్రీనివాసచారి దంపతులను ఘనంగా సత్కరించారు.

# నాన్యతా ప్రమాణాలతో సర్వీసు రోడ్డు నిర్మాణం చేపట్టాలి : బిజెపి

*చౌటుప్పల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపట్టిన సర్వీసు రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా నిర్లక్ష్యంగా చేడపుతున్నారని, వెంటనే నాణ్యతా ప్రమాణాలను పాటించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరుతూ బిజెపి మున్సిపల్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సర్వీసు రోడ్డులో నిరసన తెలిపిన నాయకులు ర్యాలీగా వెళ్లి ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. అదే విధంగా కనీసం ఆర్టీసి బస్టాండ్‌లో మహిళలకు మరుగుదొడ్లు సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణం మరుగుదొడ్లను సరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, దూడల భిక్షం, రామనగోని శంకర్, కైరంకొండ అశోక్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడిడ, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బత్తుల జంగయ్యగౌడ్, వెంకటేవం, తడక సురేఖ, యాదయ్య, కడారి ఐలయ్య, వల్లెంకి పాండు, బడుగు కృష్ణ, రాజపేట అశక్, బుడ్డ సురేష్, ఉప్పాగుల నాగరాజు, వంశీ, మెగులయ్య, సాయికుమార్, వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి తదితరులున్నారు.



# అంగన్వాడి టీచర్లకు పరిహారం అందించాలని వినతి

*మిర్యాలగూడ ఏప్రిల్ 21 ప్రభాతవార్త*



గత పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసిన, కుటుంబ సర్వేనునిర్వహించిన (బిఎల్ఓ)బూత్ లెవెల్ ఆఫీసర్ లైన్ అంగన్వాడి టీచర్లకు పరిహారం చెల్లించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ ఎన్.హరిబాబుకు సోమవారం సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఎన్నికలు జరిగి నెలలు గడిచిన అధికారులను కోరుతున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అదేవిధంగా కుటుంబ సర్వే నిర్వహిస్తే ఒకొక్కరికి పది వేల రూపాయల చొప్పున ఇస్తామని అధికారులు చెప్పారని ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా అధ్యక్షులు బొందు పార్వతి, ప్రధాన కార్యదర్శి ఐ. సైదమ్మ, నాయకురాలు శ్రీదేవి, అహ్మదీబెగం, పోలె బోయిన వరలక్షి ్మ, ఏం. అరుణ, మంగమ్మ, స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడిగ జంగాల సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్లకు ఘన సత్కారం

*చౌటుప్పల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్‌గా నియమితులైన ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్‌గా నియమితులైన ఆకుల ఇంద్రసేనారెడ్డిలను బేడ బుడిగ జంగాల కాలనీ వాసులు సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యమ్రకంలో బేడ బుడిగ జంగాల నియోజకవర్గ అధ్యక్షులు పస్తం గంగరాములు, మాదని గోపాల్, తూర్పాటి శంకర్, పస్తం యాదయ్య, పస్తం కృష్ణ, మాదని ఎల్లప్ప, పస్తం రాంబాబు, తూర్పాటి దశరథ, తూర్పాటి పెంటయ్య, నరసింమా, శ్రీను, నరసింహా, కుమార్, గోపి తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికులు గాయాలు

*చౌటుప్పల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామ పరిధిలో జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికులకు గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సత్తుపల్లి డిపోకు చెందిన లగ్జరీ ఆర్టీసి బస్సు సోమవారం తెల్లవారు జామున హైద్రాబాద్ నుంచి 12 మంది ప్రయాణికులతో సత్తుపల్లికి బయలుదేరింది. లక్కారం పరిధిలోకి రాగానే ముందు వుల్తున్న బస్సు ఒక్క సారిగా ఎలాంటి సిగ్నల్స్ ఇవ్వకుండా బ్రేక్ వేయడంతో ఆ బస్సును వెనుకాలే వస్తున్న లగ్జరీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సత్తుపల్లి డిపోకు చెందిన లగ్జిరీ బస్సులో ప్రయానిస్తున్న మేఘన, సాయి ప్రియాంక, మోహన్‌రావులకు గాయాలు కాగా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందించారు. ఈ మేరకు ఆర్టీసి బస్సు డ్రైవర్ నాదేండ్ల నరేంద్ర కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## సూర్యాపేట వార్త



# అక్రమ ఇసుక డంప్ స్వాదీనం

*చౌటుప్పల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

అక్రమంగా ఇసుక డంప్ చేసి అధిక ధరలకు విక్రియస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర్ నమ్మదకుమార్ తెలిపారు. సోమవారం ఉదయం పెట్రోలింగ్ వాహనంపై డ్యూటీ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది నారాయణపురం రోడ్డులో అక్రమంగా ఇసుక డంప్ చేసిన విషయాన్ని గుర్తించారు. సిఐ అనుమతితో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టగా గుజ్జ గ్రామానికి చెందిన ఎర్ర లింగస్వామి ఇతర ప్రాంతాల నుంచి ఇసుకను అక్రమంగా తీసుకువచ్చి డంప్ చేసి అధిక రేట్లకు విక్రయిస్తున్న విషయాన్ని తాము గుర్తించామని, ఈ మేరకు అక్రమంగా డంప్ చేసిన 50 మెట్రిక్ టన్నుల ఇసుకను స్వాదీనం చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*



సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్నారు. నారాయణపురంలో ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహించి పదవీ విరమన పొందిన చెన్నూరు నర్సింహారావును ఆయన సోమావారం ఘనంగా సత్కరించారు. ఆయన ఈ ప్రాంతంలో అందించిన సేవలను కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాద్యాయ అవార్డు పొందిన వ్యక్తిగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యరమకంలో ఉపాధ్యాయ సంఘాల నాయులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపాకలో నీటి సంపులో పడి గృహిణి మృతి

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన వివాహిత నీటి సంపులో పడి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. గుంటూరు జిల్లా సత్తెనపల్లికి చెందిన నాగమణి గత కొంత కాలంగా కుటుంబ సభ్యులతో కలిసి పుట్టపాకలో నివాసం ఉంటున్నారు. కొత్త ఇంటి నిర్మాణం చేడపుతున్న తరుణంలో ఒక్క సారిగా ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంట్లో నీటి సంపులో పడి మృతి చెందిన సంఘటనలో ఆ కుటుంబం ఒక్క సారిగా విషాదంలోకి వెళ్లింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చౌటుప్పల్ సిహెచ్‌సి ఆస్పత్రికి తరలించారు. సంఘటన పూర్తి వివరాలు తెలియరావాల్సి ఉంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.



# మేడే ప్రభాకర్ మరణం తీరని లోటు

తుంగతుర్తి. ఏప్రిల్ 21. ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు భవన నిర్మాణ కార్మిక జిల్లా కమిటీ సభ్యుడు మేడే ప్రభాకర్ అకాల మరణం చెందడంతో ఆయన మృతి చెందడం సిపిఎం పార్టీకి. భవన నిర్మాణ కార్మికులకు తీరని లోటు అని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టియాదగిరిరావు అన్నారు సోమవారం మేడేప్రభాకర్ పార్థివ దేహం పై ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే ప్రభాకర్ పుట్టుకతో నే ఎర్ర జెండా వారసత్వం కింద పనిచేస్తూ చివరిదాకా ఆ జెండా ఆశయం కోసం ప్రజలను చైతన్యం చేస్తూ వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసేవాడని అన్నారు మేడే ప్రభాకర్ నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ఉన్న వ్యక్తిగా కార్మిక ఉద్యమ నాయకుడిగా ముందు నిలబడే వాడని అన్నారు భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పథకాలు అందరికీ చేరుకోవాలని భవన నిర్మాణ కార్మికుల కు సభ్యత్వం ఇచ్చి వారి హక్కుల



కోసం పోరాటం చేసేవాడని అన్నారు ఆయన మృతి కార్మిక ఉద్యమానికి పేద ప్రజలకు సిపిఎం పార్టీకీతీరని లోటు అని అన్నారు ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్. కందాల శంకర్ రెడ్డి. సిపిఎం పార్టీ మండల నాయకులు వల్లా సుదర్శన్ జాజిగార్ల ముత్తయ్య. గడ్డం ఎల్లయ్య. దేవరాజు. ఉప్పుల సోమయ్య. గుడిపాటి వెంకయ్య. మడిపెద్ది యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.

తిరుమలగిరి ఏప్రిల్ 21 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలము మాలిపురం గ్రామ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం కుల సభ్యుల సమక్షం లో ఏకగ్రీవం గా ఎన్ను కోవ డం జరిగింది. నూతన అధ్యక్షుల ు గా మద్దూరి శంకరయ్య, ఉపాధ్యక్షులు గా వంగరి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా వంగరి సోమయ్య (నర్స య్య), కార్యదర్శిగా వంగరి ఉపేందర్, కోశాధికారిగా అమృతం రాజు, కార్యవర్గ సభ్యులుగా మంచె అంబదాసు, వంగరి వెంకన్న, ఎనగందుల రవి, వీరబత్తిని మల్లయ్య. గుర్రం సత్యనారాయణ, గౌరవ సలహాదారులుగా వంగరి సత్తయ్య, చిలకమారి యాదగిరి, వెంగలి పాండయ్య, మద్దూరి యాదగిరి. సోషల్ మీడియా ఇన్చార్జిలుగా వంగరి రాజు, శ్రీనాథ్, ఉమేష్, నరేష్, రమేష్ తదితరులు ఎన్నికైనారు. అధ్యక్షులు మద్దూరి శంకరయ్య, మరియు ఎంపికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మాలిపురం పద్మశాలి సంఘం అభివృద్ధి కొరకు ఐక్యత కొరకు కృషి చేస్తామని తెలియజేశారు. పద్మశాలి కుల సభ్యులు బ్రహ్మం, కృష్ణమూర్తి, సోమయ్య, పోట్ల బత్తుల శంబయ్య, వెంకన్న (వకీలు), సోమయ్య, సత్యనారాయణ, వంగరి రాములు, మురళి, శేఖర్, కోటయ్య, హరి కిషన్, సిద్దిరాములు సోమకృష్ణ, వెంగలి మధు, ఉప్పలయ్య, ఉమేష్, శ్రీకాంత్, కృష్ణమూర్తి, రాములు , రామ్మూర్తి, సతీష్, సోమయ్య, యాదగిరి, ఉదయ్ కిరణ్, రవి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 93 దరఖాస్తులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుసోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం కొరకు అధికారులు ప్రత్యేక దృష్టి కేటాయించాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు .ఈరోజు జరిగిన ప్రజావాణిలో మొత్తం 93 దరఖాస్తులు అందజేశారని వీటిలో ఎక్కువగా భూ సమస్యలపై తాసిల్దారులకు వచ్చిన దరఖాస్తులు 38 ఉన్నాయని తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగే ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వాటి వివరాలను శాఖల వారీగా అదనపు కలెక్టర్ చదివి వినిపించారు, వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకొని పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం (బ్రౌస్) భారతి రంగా ఆర్గనైజేషన్ ఫర్ వెల్ఫేర్ సొసైటీ వారు జిల్లాలోని 700 మంది టీబి పేషెంట్లకు న్యూట్రిషన్ ఫుడ్ 3000 ప్యాకెట్లు జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు చేతుల మీదుగా టీబి వ్యాధిగ్రస్తులకు



అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ వివి అప్పారావు బి ఎఫ్ సతీష్ కుమార్ డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం డిడబ్ల్యూ నరసింహారావు సి పి ఓ ఎల్ కిషన్ డి జి డి వో శంకర్ ఎస్సీ అభివృద్ధి అధికారి లత డి సి ఓ పద్మజ వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి డిఎం మార్కెటింగ్ శర్మ కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మండల వాసుకి డాక్టరేట్ డాక్టర్ చెరుకు ప్రభాదేవి

తిరుమలగిరి ఏప్రిల్ 21 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన డాక్టర్ చెరుకు ప్రభాదేవి కి ఉస్మానియా యూనివర్సిటీ లో డాక్టర్ పట్టా పొందింది. తాటపాముల గ్రామంలో జన్మించిన డాక్టర్ చెరుకు ప్రభాదేవి ఒక అద్భుతమైన విజయ సాధించాలి తల్లిదండ్రుల ప్రోత్సా హంతో, ఉస్మానియా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ వి బి నరసింహ పర్యవేక్షణలో ఐడెంటిటీ అండ్ యాక్సెస్ మేనేజ్మెంట్ ఇన్ పబ్లిక్ క్లౌడ్ ఫ్రేమ్ వర్క్స్ అనే అంశంపై తన పీహెచ్డీ సాధించిన ఆమె, ప్రొఫెసర్ వి బి నరసింహ గారికి కూడా తన ప్రాంతం సదర్వాపురం గ్రామం కావడం తన ఆనందాన్ని వ్యక్తపరిచారు ఇలా ఇప్పుడు సమాజానికి ఆదర్శంగా నిలిచారు. బాల్యం, సవాళ్లుప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ డైరెక్టర్ చెరుకు సోమయ్య, కళమ్మ దంపతులకు జన్మించిన ప్రభాదేవి, ఆ కాలంలో అమ్మాయిల చదువుకు ప్రాధాన్యం లేని పరిస్థితుల్లో పెరిగారు. కానీ, ఆమె తండ్రి సామాజిక అభిప్రాయాలను ధిక్కరించి, తన కుమార్తె ప్రతిభను గుర్తించి చదువుకు ప్రోత్సహించారు. ఆర్థిక ఇబ్బందులు, సామాజిక అవరోధాలు ఎదురైనా, ఆమె తల్లిదండ్రులు ఆమె కలలకు మద్దతు నిచ్చారు. ఆడపిల్లలైన మద్దతిచ్చే వారుంటే ఎంతో ముందుకు వెళ్లి వచ్చిందని నేటి సమాజంలో రుజువు చేసింది ఇలాంటి వారికి మన సహాయ సహకారాలు తోడ్పాటు ఎప్పటికీ ఉండాలని పలువురు అభిప్రాయపడుతున్నారు

# పలు కుటుంబాలను పరామర్శించిన గాదరి కిషోర్ కుమార్

..నూతనకల్.. ఏప్రిల్ 21 ప్రభాతవార్త..



మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతుల లింగయ్య కుమార్తె లాస్య కుడి చేతికి గాయం కావడంతో వారి కుటుంబ సభ్యులను,నాయకులు దంతాల సురేష్ కుమారుడు భార్గవ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సోమవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గాదుదుల రజిత లింగరాజు యాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు, మహేశ్వరం మల్లికార్జున్, మాజీ ఎంపీటీసీ గాడిదల అవిలయ్య యాదవ్, నాయకులు కనకటి మహేష్ గౌడ్, కృష్ణమాచారి, శీలం నారాయణ, దంతాల రామస్వామి, గుండా భరత్, అంజయ్య, వెంకన్న, నాగరాజు, గౌడిచర్ల లింగయ్య తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో జైలు శిక్ష, జరిమానా

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఈనెల 20 న డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన నలుగురికి జైలు శిక్ష, రూ. 2000జరిమానా, తొమ్మిది మందికి రూ. 9000 జరిమానా విధిస్తూ సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి పివి రమణ తీర్పు చెప్పినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. ఆదివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రాల్లో పలు చౌరస్తాల్లో ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. 13 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డారు. అనంతరం కోర్టులో హాజరు హాజరుపరచగా నలుగురిలో ముగ్గురికి రెండు రోజులు జైలు శిక్ష, ఒక్కరికి ఒక్కరోజు జైలు శిక్ష రూ. 8,000 జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి ఎవరైనా వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు.

# ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె .నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.



# డీలర్ల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తా

.. తుంగతుర్తి ఏప్రిల్ 21 ప్రభాతవార్త

ఫెస్టిసైడ్స్ మరియు సీడ్స్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరిశెట్టి మునీందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో ఆ సంఘం డివిజన్ అసోసియేషన్ అధ్యక్షులు పూనపెల్లి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన డివిజన్ డీలర్ల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గతంలో డీలర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశామని, డీలర్లంతా ఏకతాటిపై ఉండి సమస్యల సాధన కోసం ముందుండాలని, సంఘం బలోపేతం కోసం కృషి చేయాలని, డీలర్లకు సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు డీలర్లు నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మి ఇబ్బందులకు గురికా వద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బజ్జూరి రవీందర్, రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు మొరిశెట్టి యోగి, డివిజన్ గౌరవ అధ్యక్షులు గుండా ఈశ్వరయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న, డివిజన్ అసోసియేషన్ బాధ్యులు, మండల అసోసియేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు డీలర్లు పాల్గొన్నారు.



# నూతన టెక్నాలజీతో పోలీసు వ్యవస్థ బలపడుతుంది

భువనగిరి రూరల్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త

:విజిబుల్ పోలీస్ వ్యవస్థను ముందుకు తీసుకెళ్లే దిశగా భువనగిరి డివిజన్ పరిధిలో యుఏవీ ( డ్రోన్) టెక్నాలజీని ఉపయోగిస్తూ భువనగిరి ఏసిపి, ఐపీఎస్ కంకణాల రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పైలెట్ ప్రాజెక్టును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన టెక్నాలజీ వినియోగం ద్వారా రియల్ టైమ్ సర్వేలైన్స్, వేగవంతమైన స్పందన సాధ్యమవడంతో పాటు, నేర నివారణలో పోలీసు వ్యవస్థ మరింత బలపడుతుందని తెలిపారు. నేరాలను అరికట్టడంలో భవిష్యత్తులో నూతన సాంకేతికతలను పోలీసులు సమర్థవంతంగా విధుల్లో వినియోగించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ ల సమస్యలు పరిష్కరించాలి

## కలెక్టరేట్ ముందు ధర్నా, వినతి

భువనగిరి రూరల్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త

: ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర కమిటి పిలుపుమేరకు సంఘం జిల్లా అధ్యక్షులు బబ్బూరి శంకర్ ఆధ్వర్యంలో భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి కమాన్ నుండి కలెక్టరేట్ వరకు సోమవారం ఫీల్డ్ అసిస్టెంట్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి జగన్, డిఆర్డిఓ నాగిరెడ్డికీ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐఎన్ టియుసి స్టేట్ జనరల్ సెక్రెటరీ ఆర్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలల నుంచి జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం స్పందించి వెంటనే జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతన చట్టం ప్రకారం 25 వేల జీతం ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, విధి నిర్వహణలో మరణిస్తే 15 లక్షల ఎక్స్ గ్రేషియ ప్రకటించాలని కోరారు. 4779 జిఓ ప్రకారం తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే విధులకు



తీసుకోవాలని, కూలీలకు సంవత్సరానికీ 150 రోజుల పనిదినాలు కల్పించి కూలీ రేటు 400రూఇవ్వాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంకల సిద్దిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని రమేష్, కోశాధికారి జెర్రిపోతుల ఉపేందర్, నరేందర్, రామచందర్, బింగి నర్సింహా, రవి, వెంకటేష్ సుధాకర్, కూమార్, శ్రీను, రజిత, సునీత, వాణి, లక్ష్మి ్ర వివిధ మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రజితోత్సవ సభను విజయవంతం చేయండి

మోత్కూర్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 27న వరంగల్ లో జరిగే 25 వసంతాల సభను విజయవంతం చేయాలని మోత్కూర్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జంగ శ్రీను కోరారు. సోమవారం 1,2, వార్డుల కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గాదరి కిషోర్ కుమార్ నాయకత్వంలో ప్రతి కార్యకర్త సైనికుల వలె పనిచేసి సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశం లో జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, వార్డ్ అధ్యక్షులు అన్నందాసు విద్యా సాగర్, బోడ శ్రీను, జిల్లా మహిళా నాయకురాలు దబ్బేటి శైలజ, పట్టణ అధ్యక్షురాలు కట్ట ఇంద్ర జ్యోతి,



సీనియర్ నాయకులు గుంటి దేవా, పురుగుల మల్లయ్య, చేతారాసి వెంకన్న, చోల్లేటి నరేష్, కల్వల శోభన్, మర్రి ఆనందం, బొడ్డుపల్లి యాకయ్య, గుంటి ఆనందం, పురుగుల రమేష్, కొయ్యాలకారి వెంకన్న, బొడ్డుపల్లి సతీష్ కుసంపల్లి యకయ్య, ఎడ్ల పాండు, బోయిని నరసింహ, ఆన్నందాసు మాత్స్యగిరి, కలవల వెంకన్న, యూసఫ్, కుర్మిల్ల నరేష్, గోరంట్ల సాయి, మండల సోమయ్య, కుర్మిళ్ళ యాదగిరి, చీటురి పాపయ్య, అన్నె పురెడ్డి సోమయ్య, కుర్మిళ్ల కృష్ణ, కురిమిల్ల మహేందర్, కురిమిళ్ళ ఎల్లయ్య, మర్రి రాము తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ, బిజెపి ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి చెందుతుంది

మోత్కూర్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త

కరోనా కష్టకాలం నుండి నేటి వరకు రేషన్ బియ్యం పంపిణీ, మరియు ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన అనేక సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం చేపట్టి దేశ అభివృద్ధి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వమని మోత్కూర్ మండల బిజెపి అధ్యక్షుడు గూడ మధుసూదన్ యాదవ్ అన్నారు. సోమవారం మోత్కూర్ మండల కేంద్రంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాట్లాడుతూ రాబోయే సంస్థ ఎన్నికల వరకు ప్రతి గ్రామపంచాయతీలో బిజెపి అభ్యర్థులు పోటీ చేసే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేపతకాలను నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి ఎప్పటికప్పుడు కార్యకర్తలు తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆయన సూచించారు. స్థానిక సంస్థల వరకు బిజెపి జెండా రెపరెపలాడే విధంగా కార్యకర్తల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన



కార్యదర్శి రదరపు మల్లేశం, గుంటి సతీష్, లేలెల్ల బాల నర్సయ్య, నల్ల పోగుల వెంకటేష్, బత్తిని సతీష్, నాయిని ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు తాటిపాములలో జరిగే మంత్రి సభను విజయవంతం చేయండి

మోత్కూర్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం లోని తాటిపాముల గ్రామంలో నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆధ్వర్యంలో మంగళవారంపలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నందున కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జి రామచంద్ర గౌడ్ కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాటిపాముల గ్రామంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి ఎమ్మెల్యే శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నందున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో తిశిదీది మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ ్ర నర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పెలంపూడి వెంకటేశ్వర్లు చౌదరి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలిపెద్ది మల్లారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పోచం జగన్నాథం, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్యని రాజు, పోలినేని స్వామి రాయుడు, బద్దం నాగార్జున రెడ్డి, ఉయ్యాల అంజయ్య, అన్నెపు నర్సింహా, బుర్ర యాదయ్య, బందెల రవి, బండారు వెంకట్ రెడ్డి, అలకుంట్ల రాజు, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలి

అడ్డగూడూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో నేడు జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆపార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి కోరారు. ఈ మేరకు సోమవారం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అధ్యక్షతన జరిగే ఈసభకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ బాలెంవిద్యాసాగర్, జై భీమ్, జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ కన్నెబోయిన గంగరాజు, నాయకులు పాశం సత్యనారాయణ, మేకల పవన్, జనార్ధన్ రెడ్డి, బాలెంల సురేష్, సట్టు రవి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

అడ్డగూడూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



మండలంలోని అడ్డగూడూరు, కోటమర్తి, చౌళ్ళరామారం గ్రామాల్లో ఐకేపీ, చిర్రగూడూరులో పీఏసీఎస్ వరి కొనుగోలు కేంద్రాలను సోమవారం తహసీల్దార్ శేషగిరి రావు పరిశీలించారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తేమశాతం లేకుండా చూడాలన్నారు. 16 తేమశాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు వసతి కల్పించాలన్నారు. కోటమర్తి గ్రామంలో హమాలి కొరత, ప్యాడి క్లీనర్ల సమస్య ఉందని రైతులు ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లగా ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ ఉపేందర్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బడి వద్దుప్రభుత్వ బడి ముద్దు

రామన్నపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త




ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అనే నినాదంతో సోమవారం మండలంలోని దుబ్బాక గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చల్లా భవాని, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొలను లలిత లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు అనుభవం కలిగి ఉంటారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిని చేరుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె .అరుణ, ఏ. వెంకటేశం, ఎం.స్వామి, ఎన్. క్రాంతి, ఎం.డి నజీర్, ఎస్ . నాగమణి, బి. మహేష్, పి. రేణుక, ధనమ్మ, సిహెచ్ రవి, పి. సుస్మిత, అంగన్వాడి టీచర్ పి. సరళ, గ్రామ పూర్వ విద్యార్థులు గట్టు రమేష్, గుండాల నరేష్, ఉప్పల మచ్చ గిరి, గూగుల్ నవీన్, గట్టు బాలు, గుండాల ప్రసాద్, కంబాలపల్లి అనిల్, శ్రీశైలం, గట్టు సుందర్ తదితరులు పాల్గొన్నారు

# భూభారతి చట్టం పేదల పాలిట గొప్ప వరం

..బొమ్మలరామారం ఏప్రిల్ 21 ప్రభాత్రవార్త:





భూభారతి చట్టం పేదల పాలిట గొప్ప వరమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారంయాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మాలరామారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం పై ఆర్డీవో కృష్ణారెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి భూభారతి చట్టం పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భూ భారతి చట్టం పై రైతులకు భూవివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టం అన్నారు. ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదార్ ని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి లబ్ధి పొందారు. ప్రభుత్వ ,భూధాన్, అసైన్డ్, దేవాదాయ, భూములను ఎవరైనా పట్టా చేసుకుంటే వాటిని రద్దు చేసేలా సీసీఎల్ఏ కి అధికారాలు ఉంటాయన్నారు. ఈ చట్టం వల్ల గత రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు. భూభారతి కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ తెచ్చుమని, ఎవరి భూమి అయిన వేరే వాళ్ళకు తప్పుగా నమ్మదైతే ఎమ్మార్వో, ఆర్డీవో, జేసీ, కలెక్టర్, కు అప్పీలు చేసుకొని పరిష్కరించుకోవచ్చాన్నారు.. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ తప్పుడుగా రిజిస్ట్రేషన్ చేస్తే ఈ చట్టంలో 30 రోజులు లోపు అప్పిలు చేసుకునే అవకాశంకి చట్టం కల్పించిందని ఆయన అన్నారు. ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోని అందుతాయన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు ప్రజలకు అన్ని సేవలు అందించేలా ఉపయోగపడుతుందన్నారు.. ధరణి వల్ల రైతులు భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు. ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగిన సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని రైతులు పేదలు కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదాని అన్నారు. భూ భారత్ చట్టం అవగాహనగా కొన్ని మండలాల్లో ఎంపిక చేసుకుని ప్రారంభం చేస్తామని లోటుపాట్లు ఉంటే రైతులు తెలియపరచాలని ఆయన అన్నారు. అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే బీర్లు ఐలయ్యకు ఘన సన్మానం చేసి తెలంగాణ తల్లి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి. డిసిసిబి చైర్మన్ ఆడమ్ సంజీవరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి. భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్దమడుగు రాజేష్ పైలెట్. జిల్లా మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణి. ప్యాక్స్ చైర్మన్ గుదే బాలనరసింహ. మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతిరావు ఎమ్మార్వో శ్రీనివాసరావు. ఎంపీడీవో రాజా త్రివిక్రమ్. ఆర్ ఐ వెంకట్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం. భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్ మరియు గ్రామాల రైతులు పాల్గొన్నారు

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

### - ప్రభుత్వ పథకాలన్నీ ఉపయోగించుకోవాలి

### - షేక్ ఫాతిమాబేగం

మేళ్ళచెరువు ఏప్రిల్ 21 ప్రభాతవార్త



మండలంలోని రేవూరు గ్రామంలో సోమవారం జరిగిన బడిబాట కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఫాతిమాబేగం మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వ పథకాలన్నీ ఉపయోగించుకోవాలని కోరారు. డిజిటల్ తరగతులు, ఇంగ్లీష్ మీడియం, నాణ్యమైన విద్యను విద్యార్థులకు శ్రద్ధగా బోధిస్తున్నామని, ఉచితంగా పోషకాహారములు, భోజనం, పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, దుస్తులు అందజేస్తున్నామని, విశాలమైన తరగతి గదులు, క్రీడా మైదానములు, మినరల్ వాటర్ ఇంకా అనేక సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులంతా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రంగరాజు ,నర్సింహా రావు, రావ ులింగేశ్వరరావు, శ్రీనివాసరావు, సబిత, రవి, నాగవాసిని, స్కూల్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్ళచెరువు ఏప్రిల్ 21 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా మహన్యాసపూర్వక రు ద్రాభిషేకములు, బిళ్వ అర్చన లు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో చాగంరెడ్డి శంభిరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నరిసింహారెడ్డి, ధర్మకర్తలు, అధిక సంఖలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రజల ఏజెండా లేని ప్రభుత్వాలు

### మేడేను ఘనంగా నిర్వహించాలి

### -రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త



ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏజెండా లేకుండా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నారని, సొంత ఏజెండాతో ప్రభుత్వాలు నడుపుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కందుకూరి కన్వెన్షన్‌లో సిపిఎం నియోజకవర్గస్థాయి జనరల్‌బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మానవాళికి సోషలిజమే ప్రత్యావ న్నాయమని, ప్రపంచంలో ఎర్ర జెండాకు అదరణ పెరుగుతు ందన్నారు. పాలకులు, రాజ్యాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూప్రజలు పెద్ద ఎత్తున ఎర్రజెండాను అదరిస్తున్నారని, భవిష్యత్ ఎర్ర జెండాదేనన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీబిఆర్ఎస్ ప్రజా సమస్యపై పోరాటాలు చేయడం లేదన్నారు. ఎర్రజెండా ఒక్కటే నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తుందన్నారు. భవిష్యత్‌లో బలమైన ప్రజా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మేడేను వాడవాడన, గ్రామ గ్రామన ఘనంగా నిర్వహించాలనికోరారు. మేడే రోజున మిర్యాలగూడలో జరిగే మహా ప్రదర్శనకు కార్మికులు, పేదలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. మోడి ప్రభుత్వాలు మత రాజకీయం చేస్తూ ప్రజలను రెచ్చగొట్టుతున్నారని, ముస్లీంల అస్తులను కాజేసేందుకు వక్ఫ్‌బోర్డులోసవరణ చట్టం చేశారని అరోపించారు. రాష్ట్రంలో 6 గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని, రాష్ట్ర ప్రయోజనాలకంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేయలేని సంక్షేమ పథకాలుతెలంగాణ బిజెపి నాయకులు అధికారం కోసం కలలు కంటున్నారన్నారు. కేవలం రెచ్చిగొట్టే ప్రకటనలు చేస్తున్నారని అరోపించారు. సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు జగదీష్‌చంద్ర, గాదె పద్మ, మూడావత్ రవినాయక్, టూటౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, శశిధర్‌రెడ్డి, వినోద్‌నాయక్, రొండి శ్రీనివాస్, పరుశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



ప్రజల అవసరాల దృష్ట్యా జిల్లాలోని పలు పట్టణాల్లో రోజురోజుకీ వాహనాల రద్దీ పెరుగుతుంది, రద్దీ కి అనుగుణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ అంతరాయం నిరోధించడానికి పోలీసు శాఖ ఎప్పటికప్పుడు పునరుద్ధరణ చర్యలు తీసుకుంటూ పోలీసులు కృషి చేస్తున్నారు. నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ ఎన్ఫోర్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు వాహనదారులకు, వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలు, వాహనదారులు, వీధి వ్యాపారులు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పి కె. నరసింహ కోరారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ పునరుద్ధరణ కోసం పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటున్న పట్టణాల్లోని ముఖ్యమైన కూడళ్లు, జంక్షన్ ల వద్ద, వాణిజ్య ప్రాంతాల్లో వాహనదారులు అడ్డగోలుగా వాహనాలు నిలపడం, వీధి వ్యాపారులు రోడ్లపైకి వచ్చి వ్యాపారాలు నిర్వహించడం వల్ల రద్దీ పెరుగుతూ ట్రాఫిక్ పెరిగి సమస్యలు వస్తున్నాయి అన్నారు. సామాన్య ప్రజలు వీటివల్ల ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. పట్టణ రోడ్లపై వాహనాలు నడిపేటప్పుడు వాహనదారులు ముందు వెనక గమనించాలి, ఇండికేటర్స్ ను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. శబ్ద కాలుష్యం చేస్తూ వేగంగా వాహనాలు నడపవద్దు అన్నారు. షాపింగ్స్ చేసే సమయంలో ప్రజలు సర్దుబాటు చేసుకుని వాహనాలు ఇతరులకు ఇబ్బంది కలగకుండా పార్కింగ్ చేసుకోవాలి అని సూచించారు. దుకాణాలు నిర్వహించు వారు వస్తువులను రోడ్ల మద్యవరకు పెట్టడం వల్ల వచ్చిపోయే వాహనాలకు, ప్రజలకు ఇబ్బందులు ఎదురౌతాయి అన్నారు. దుకాణాలు ముందు అడ్డగోలుగా వాహనాలు నిలుపుతే దుకాణ యజమానులపై చర్యలు తీసుకుంటాం అన్నారు. దుకాణంలో ఉండే వస్తువులు, తోపుడు బండ్లు, వీధి వ్యాపారులు రోడ్లపై మధ్యలోకి వచ్చేలా వ్యాపారాలు చేయవద్దు అని ఎస్పి కోరారు. పోలీసు సూచనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట )



నేడు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారు. చిలుకూరు మండలం నారాయణపురం నుండి బాలాజీ నగర్ వరకు 20 కోట్లతో నిర్మించ తలపెట్టిన డబుల్ రోడ్ పనులకు శంకుస్థాపన చేస్తారు. కోదాడ నియోజకవర్గ పరిధిలోని తోగార్రాయి నుండి సీత్ల తండా వరకు 8 కోట్లతో నిర్మించ తలపెట్టిన రహదారి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేస్తారు. అదే నియోజకవర్గ పరిధిలోని కూచిపూడి నుండి తోగార్రాయి వరకు 12 కోట్లతో నిర్మించ తలపెట్టిన డబుల్ రోడ్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేస్తారు. కోదాడ పట్టణంలో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రిలో నిర్మాణపు పనులను పరిశీలిస్తారు. కోదాడ పటణంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ చేస్తారు. మిర్యాలగూడలో నకిరేకల్, దేవరకొండ, నాగార్జున సాగర్, మిర్యాలగూడ నియోజకవర్గలకు సంబంధించిన పౌర సరఫరాల శాఖా అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.

# పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి

## రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్

*మునగాల ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు వెంటనే ముందుకు రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు సోమవారం సూర్యాపేట జిల్లా మునగాల మండలం కలకోవలో సమాజంలో అట్టడుగున ఉన్న వికలాంగుల సామాజిక వర్గానికి పంచాయతీ మున్సిపాలిటీలో ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తూ తమిళనాడు అసెంబ్లీలో చట్టం చేసిన తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా హామీలు అమలు చేయాలని ప్రజాస్వామ్య బద్ధంగా ఉద్యమిస్తున్న వికలాంగులపై అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజా పాలన అంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమిళనాడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను ప్రజల



ఆకాంక్షలకు అనుగుణంగా నెరవేరుస్తూ ప్రజాస్వామ్య పాలన సాగిస్తూ రాజకీయాల్లో వికలాంగుల ఆత్మగౌరభాన్ని పెంపొందించేలా పంచాయతీ మున్సిపల్ లో ఎన్నికలు వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించేలా చూడాలన్నారు. తమిళనాడు అసెంబ్లీలో చట్టం చేసిన తమిళనాడు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ను చూసి అయినా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన తీరు మార్చుకొని అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడంతో పాటు తి।దిది ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించేలా వెంటనే అసెంబ్లీలో చట్టం చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పింఛను 6000 కు పెంచాలని ఆర్టీసీలో వికలాంగులకు 100!! ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు తరహాలో 15 లక్షల రూపాయలతో వికలాంగుల బందు పథకాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటుచేసి వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగుండే మంత్రిగా నియమించాలని డిమాండ్ చేశారు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పాలాభిషేకం కార్యక్రమంలో సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్ విద్యార్థి సంఘం నాయకులు కొల్లూరి సాయి వికాస్ సాయి విక్రమ్ వినయ్ నాగవాణి కావ్య విన్నం జ్వాల వెగ్గలం మహేశ్వరి స్వాత్విక సత్యనారాయణ సక్కుబాయమ్మ ఆదయ్య ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి



*మునగాల ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

మునగాల మండలం లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాలలో రైతులకు ఇబ్బంది లేకుండా కాంటాలు వేయాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు కోరారు. సోమవారం మండల పరిధిలోని బరాకత్ గూడెం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి సెంటర్ను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు కు ఇబ్బంది లేకుండా సీరియల్ ప్రకారం ధాన్యాన్ని కాటాలు వేయాలన్నారు. వర్షాలు వస్తున్న సందర్భంలో ఎప్పటికప్పుడు మ్యాచరు వచ్చిన ధాన్యాన్ని కాటాలు వేయించాలన్నారు. కొనుగోలు కేంద్రంలో తాగునీరు సౌకర్యం కల్పించాలని కోరారు. సంచుల కొరత ఏమైనా ఉంటే తన దృష్టి తేవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కాలే. సామెల్ పార్టీ సీనియర్ నాయకులు ఒరుగంటి రవి, గంధం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలుల వడగండ్ల వానకు రాలిన ధాన్యంతో మట్టి పాలైన వరి పంట



## ప్రకృతి కన్నెర్రతో ఇంటికొచ్చే సమయంలో చేజారిన ధాన్యం

*రాజాపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

రాజపేట మండలం ముల్లగూడెం రెవెన్యూ ప్రాంతంలో సోమవారం సాయంత్రం వడగళ్ల బీభత్సం వరి పంటను అతలాకుతలం చేసింది. అకస్మాత్తుగా అరగంట పాటు ఈదురుగాలుల వడగళ్ల బీభత్సం ఇంటికొచ్చే పంటను నేలపాలు చేసింది. బఠాని గింజ సైజులో వడగండ్లు వరి పంటపై ప్రతాపం చూపడంతో వరి ధాన్యం



నేలరాలిపోయింది. తర్వాత పంటల వైపు పరుగులు పెట్టిన రైతన్న కంట కన్నీరును మిగిల్చింది. రెండు రోజుల్లో కోసే వరి పంట కంకులు అక్కరకు రాకుండా పోవడంతో భవిష్యత్తును ఊహించుకున్న రైతన్నలు లబోదిబోమంటూ కంట కన్నీరు పెట్టుకున్నారు. అప్పులు చేసి సేద్యం చేసిన వరి పంట అప్పులు తీరుస్తూ, సమస్యల పరిష్కారం జరుగుతాయని ఊహించినదంతా అరగంటలో బుగ్గి పాలయ్యింది. ప్రకృతి కన్నెర్ర మొల్లగూడెం రైతుల శాపం గా మారింది. రైతులు చెప్పిన వివరాల ప్రకారం 70 ఎకరాలకు పైగా వంట నష్టం వాటిలిందని వివరించారు. అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# సీలింగ్ అసిన్ పట్టా భూమికి కొత్త పాసుబుక్ మంజూరు చేయండి



*అనంతగిరి ఏప్రిల్ 21 ప్రభాత వార్త:*

ప్రభుత్వ సీలింగ్ అసైన్డ్ పట్టా భూమికి కొత్త పాసుబుక్కుని మంజూరు చేయగలరని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు చాగంటి ఉపేంద్రమ్మ వినతి పత్రాన్ని అందజేశారు.సోమవారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో భూభారతి అవగాహన సదస్సు హాజరైన కలెక్టర్ ను కలిసిన చాగంటి ఉపేంద్రమ్మ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా సీలింగ్ భూమిపై సేద్యం చేసుకుంటూ ఉన్నామని పట్టా ఉన్నప్పటికీ కొత్త పాస్బుక్ రాకపోవడం వల్ల ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా లాంటి సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదని నన్ను ఆవేదన వ్యక్తం చేశారు.కలెక్టర్ చొరవ చూపి భూభారతి లో కొత్త పాసుబుక్కుని మంజూరు చేసి తమకు న్యాయం చేయాలని వినతి పన్రత ద్వారా కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఉపేంద్రమ్మ అందజేసిన వినతి పత్రంపై సత్కారమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారనీ తెలిపారు.

# యువత మాదకద్రవ్యాలు, ఆన్‌లైన్ బెట్టింగులకు దూరంగా ఉండాలి: ఎస్సై ప్రవీణ్ కుమార్

*మునగాల ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

యువత మాదకద్రవ్యాలు, ఆన్‌లైన్ బెట్టింగులకు దూరంగా ఉండాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐపీఎల్ బెట్టింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడినా, ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పాల్పడితే ఎంతటి వారిపైనైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.యువత బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని అన్నారు.బెట్టింగ్ లకు బలి అవుతున్న వారిలో ఎక్కువ శాతం యువతే ఉంటున్నారన్నారు. సులభంగా అధిక నగదును అర్జించవచ్చునని యువతకు ఆశ చూపుతూ బెట్టింగ్ ఊబిలో దించుతారన్నారు. ఒక్కసారి బెట్టింగ్‌లకు అలవాటు పడితే వాటి నుంచి బయటకు రావడం కష్టతరం అవుతుందన్నారు. బెట్టింగ్‌లో ఒకసారి ఆదాయం వచ్చినా పలుమార్లు నష్ట పోవడం జరుగుతుందన్నారు. ఆ నష్టాలను భర్తీ చేసుకోవడానికి, చేసిన అప్పులను తీర్చడానికి యువత దొంగతనాలకు, ఇతర నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తు అంధకారం చేసుకుంటున్నారన్నారు.బెట్టింగ్ అనేది పెనుభూతం లాంటిదని అన్నారు. యువత దానికి బలికాకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# రైతులకు చుట్టంగా, భూమికి కంచెగా

## భూ భారతి చట్టం: ప్రభుత్వ విప్ బీర్ల

*రాజాపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ధరణి ని బంగాళాఖాతంలో కలిపి ప్రవేశపెట్టనున్న భూభారతి చట్టం రైతులకు చట్టంగా వారి భూములకు కంచెగా మారుతూ భూ బకాసురుల గుండెల్లో గుబులు పుట్టించే విధంగా ఉంటుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం రాజాపేట లో తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత ఆధ్వర్యంలో ఆర్డీవో కృష్ణారెడ్డి అధ్యక్షతన రైతులకు ప్రజలకు భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడారు. రైతులకు, పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడుతుందని, భూమిపై సర్వహక్కులకు యజమాని ఉండేలా భూభారతి చట్టం రూపొందించింది అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూభారతి చట్టంలోని నియమాలను స్పష్టంగా వివరించారు. తన 25 సంవత్సరాల సర్వీసులో ఇంత మంచి చట్టాన్ని చూడలేదని భూభారతి చట్టం అద్భుత చట్టంగా వర్ణించారు. అందరికీ అర్థమయ్యేలా నియమాలు ఉన్నాయని ఆయన చెప్పారు. రైతులు గౌటే లక్ష్మణ్, వెంకటేశం, జూకంటి



ప్రవీణ్, బుడిగ పెంటయ్యలు భూభారతి చట్టం అంశాలను కొనియాడుతూ పలు సమస్యలను దృష్టికి తీసుకొచ్చి కొత్త చట్టంలో పొందుపరచాలని కోరారు. అంతకుముందు జానపదాల ద్వారా భూభారత్ చట్టాన్ని జహంగీర్ బృందం వివరించారు. కార్యక్రమానికి ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. భూభారతి చట్టం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి సందేశాన్ని, తెలంగాణ జాతీయ గీతాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ శాంతి నిర్మల, తహసీల్దార్ ఇంద్రాకర్ అనిత, ఏవో పద్మజ, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాడోత్ విఠల్ నాయక్, ఎంపీఓ ఆవుల కిషన్, నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి, ఆర్ఐ రమేష్, నర్సింలు, పిఎసిఎస్ డైరెక్టర్లు, రైతులు బుడిగ పెంటయ్య, కళ్లెం పాండు, బొంతు సుధాకర్, భీమగాని బాల నరసయ్య, ఇంజ నరేష్, రాంజీ నాయక్, పాండవుల బసవరాజ్ గౌడ్, బల్ల యాదేశ్, అంకతి బాలయ్య, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రావుల హరిబాబు, కళ్లెం పాండు గౌడ్, రఘునాథపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, రేగు సిద్ధులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదిక పైన పాల్గొన్న వారందరికీ రైతు కండువాలతో సత్కరించారు. తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత ప్రత్యేక చిత్రపటాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ఆవిష్కరింపజేసి బహూకరించారు. వ్యాఖ్యాతగా ప్రముఖ కవి పోరెడ్డి రంగయ్య వ్యవహరించారు. కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం చేసినందుకు తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత, రెవెన్యూ సిబ్బందిని జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభినందించి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమం మామిడి తోరణాలతో ప్రత్యేకంగా అలంకరించి పండుగ వాతావరణం లో అవగాహన సదస్సును చేపట్టారు.